జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 88 విశాఖపట్నం ఆదివారం 13, డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00

## భద్రత సవాళ్ళను దీటుగా ఎదుర్కొంటాం

**విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్**



న్యూఢిల్లీ (ప్రజాపాలన) : సవాళ్ళను దీటుగా ఎదుర్కొనే సత్తా భారత దేశానికి ఉందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. ఇది మన దేశానికి పరీక్షా కాలమని చెప్తూ, దేశ భద్రతకు ఎదురవుతున్న సవాళ్ళను దీటుగా ఎదుర్కొంటామనే నమ్మకం తనకు ఉందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) వార్షిక సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం పరీక్షకు గురవుతున్నాం. సందర్భానికి తగినట్లుగా నిలిచి, దేశ భద్రత సవాళ్ళను ఎదుర్కొనగలమనే గట్టి నమ్మకం నాకుంది. ప్రస్తుతానికి ఇంత కన్నా ఎక్కువగా నా అభిప్రాయాలను బయటపెట్టను" అని జైశంకర్ చెప్పారు. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి జరుగుతున్న పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. కొన్ని అత్యంత మౌలికాంశాలు ఆందోళనను రేకెత్తిస్తున్నాయన్నారు. తూర్పు లడఖ్‌లో జరిగినది వాస్తవానికి చైనా ప్రయోజనాలకు అనుకూలమైనది కాదన్నారు. భారత దేశంలో ప్రజల మనోభావాలపై దీని ప్రభావం చెప్పుకోదగిన రీతిలో పడిందన్నారు. గత కొన్ని దశాబ్దాల్లో భారత్-చైనా మధ్య సంబంధాలను ప్రస్తావిస్తూ, చైనా గురించి భారతీయుల అభిప్రాయాల పరిణామాన్ని తాను ప్రొఫెషనల్‌గా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇరు దేశాల సంబంధాలకు సంబంధించి ముఖ్యంగా తన బాల్యం, యవ్వనంనాటి చాలా సంక్లిష్టమైన కాలాన్ని గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత జాగ్రత్తగా అభివృద్ధిపరచిన గుడ్‌విల్ క్రమంగా క్షీణిస్తుండటం వాస్తవానికి నిజమైన అపాయమని తెలిపారు.

## ఏలూరులో తగ్గిన కేసులు


**ఏలూరు ఘటన పై ప్రాథమిక నివేదిక గురించి ఉపరాష్ట్రపతికి వివరించిన కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి**



న్యూఢిల్లీ (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు పట్టణంలో అంతు చిక్కని వ్యాధి సృష్టిస్తున్న అయోమయం గురించి తెలుసుకునేందుకు రంగంలోని దిగిన కేంద్ర వైద్య బృందాలు సమస్య గురించి వివిధ కోణాల్లో అధ్యయనం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని శనివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్, ఉమ్మడి కార్యదర్శి లవ్ అగర్వాల్, ఇతర అధికారులు కలిశారు. ప్రస్తుతం ఏలూరులో పరిస్థితి గురించి తమ ప్రాథమిక నివేదిక అందిందని, తుది నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఏలూరులో అంతు చిక్కని వ్యాధి కలకలం రేపిన నేపథ్యంలో వెంటనే గౌరవ ఉపరాష్ట్రపతి ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ హర్షవర్ధన్ సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు అధికారులతో చర్చించగా, ఉపరాష్ట్రపతి చొరవతో ఆల్‌ఇండియా మెడికల్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన నిపుణులు, పూణెకు చెందిన వైరాలజిస్టుల బృందం ఈ నెల 8న ఏలూరు వచ్చి వివిధ కోణాల్లో వ్యాధి గురించి అధ్యయనం చేస్తున్న విషయం విదితమే. ఏలూరులో వ్యాధి ప్రబలిన ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర ఆరోగ్య బృందాల ప్రాథమిక అధ్యయన నివేదికను ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉపరాష్ట్రపతికి వివరించారు. సమగ్ర నివేదికను కేంద్ర బృందాలు ఢిల్లీ చేరాక సిద్ధం చేస్తామని, అవసరమైన ఆరోగ్య సూచనలు రాష్ట్రానికి ఇస్తామని తెలియజేశారు. ప్రస్తుతం ఏలూరులో కేసుల సంఖ్యలో తగ్గుదల కనిపించిందని, 11వ తేదీన రెండు కేసులు మాత్రమే నమోదైన విషయాన్ని ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకువచ్చారు. ఏలూరులో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని వారికి ఉపరాష్ట్రపతి సూచించారు.

## నకిలీ వెబ్‌సైట్లను నమ్మొద్దు: టీటీడీ ఈవో

- ఈ నెల 25 నుంచి వైకుంఠ ద్వారా దర్శనం
- రోజుకు 20 వేలు చొప్పున ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు
- డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో కేఎస్ జవహర్‌రెడ్డి



తిరుమల (ప్రజాపాలన) : వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలోని వైకుంఠ ద్వారాన్ని డిసెంబరు 25 నుండి జనవరి 3వ తేదీ వరకు 10 రోజుల పాటు తెరిచి ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని టీటీడీ ఈవో డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... "ఇందుకోసం రోజుకు 20 వేలు చొప్పున ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను విడుదల చేసింది. కరెంట్ బుకింగ్ ద్వారా పదివేల టికెట్లు ఈ నెల 24న భక్తులకు టీటీడీ అందుబాటులో ఉంచనుంది. ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో సుప్రభాతం సేవ బదులు తిరుప్పావై పఠనం జరుగుతుంది. శ్రీవారి ఆలయంలో డిసెంబరు 14 నుండి జనవరి 7వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి. 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను ఆలయంలోని రంగనాయకుల మండపంలో 25 రోజుల పాటు శ్రీవైష్ణవులు పారాయణం చేస్తారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30న ప్రణయ కలహోత్సవం జరుగనుంది. శ్రీవారు తన దేవేరులతో కలిసి ఈ ఉత్సవంలో పాల్గొంటారని" ఆయన చెప్పారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, లడ్డూ ప్రసాదం అందిస్తామని సోషల్ మీడియాలో నకిలీ వెబ్‌సైట్లు చేసుకుంటున్న ప్రచారాన్ని నమ్మవద్దని ఈఓ జవహర్‌రెడ్డి భక్తులను కోరారు. శ్రీవారి భక్తులు టీటీడీ వెబ్‌సైట్ www.tirupatibalaji.ap.gov.in అను మాత్రమే వినియోగించాలని సూచించారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యం కోసం తిరుపతిలోని శ్రీనివాసం, మాధవం వసతి సముదాయాల్లోని గదులను డిసెంబరు 15వ తేదీ నుంచి భక్తులకు కేటాయిస్తాం. డిసెంబరు 10వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో ఈ గదులను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించామని ఈఓ స్పష్టం చేసారు. తిరుమలలో దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో పురాణాల్లో పేర్కొన్న విధంగా శ్రీవారి పుష్ప కైంకర్యానికి వినియోగించే మొక్కలతో పవిత్ర ఉద్యానవనాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గోసంరక్షణ కోసం డిసెంబరు 7న విజయవాడ కనకదుర్గ ఆలయంలో, 10న హైదరాబాద్‌లోని శ్రీవారి ఆలయంలో గుడికో గోమాత కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. డిసెంబరు 6 నుండి 10వ తేదీ వరకు తిరుమల శ్రీ వరాహస్వామివారి ఆలయంలో బాలాలయ సంప్రోక్షణ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ వరాహస్వామివారి ఆలయ విమాన గోపురానికి బంగారు కవచ సమర్పణ జరిగిన తరువాత మహాసంప్రోక్షణ వరకు బాలాలయంలో స్వామివారికి నిత్యపూజా కైంకర్యాలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. టీటీడీ కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు తిరుమల వసంత మండపంలో అశ్వత్థపూజ, సాలగ్రామ పూజ, రాధా దామోదర వ్రతం, తులసీ ధాత్రీ దామోదర వ్రతం, గోపూజ, విష్ణు పూజలు, వ్రతాలు నిర్వహిస్తోంది. తిరుపతి కపిల తీర్థం ఆలయ ప్రాంగణంలో 14 రోజుల పాటు శివపూజలు, త్రిలోచన గౌరీ వ్రతం, స్కంధ షష్టి, సంకష్టహర గణపతి వ్రతం, శివసోమవార వ్రతాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కరోనా వైరస్‌ను అంతం చేయాలని శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థిస్తూ నవంబరు 30వ తేదీన తిరుపతిలో కార్తీక మహా దీపోత్సవం, డిసెంబరు 11న విశాఖలో శ్రీవారి కార్తీక సహస్ర దీపోత్సవం నిర్వహించాం. వేద వర్సిటీలోని ధ్యానారామంలో ప్రతిరోజూ ఉదయం 6 నుండి 6.45 గంటల వరకు రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. తిరుమల నాదనీరాజన వేదికపై కార్తీక మాస విశిష్టతను తెలిపే ప్రవచనాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలను భక్తులు విశేషంగా ఆదరిస్తూ సందేశాలు పంపుతున్నారని' ఈవో వెల్లడించారు. నవంబర్ నెలలో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు, హుండీ ద్వారా వచ్చిన ఆదాయం ఇలా ఉన్నాయి.. నవంబర్ నెలలో శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య - 8.47 లక్షలు మంది. హుండీ కానుకలు - రూ.61.29 కోట్లు ఆదాయం లభించింది. తిరుమల శ్రీవారి ఇ-హుండీ కానుకలు - రూ.3.75 కోట్లు వచ్చింది. నవంబర్ నెలలో భక్తులకు విక్రయించిన లడ్డూలు - 50.04 లక్షలు. అన్నప్రసాద కేంద్రంలో ఆహారం స్వీకరించిన భక్తులు - 8.99 లక్షలు మంది. తలనీలాలు సమర్పించిన భక్తులు - 2.92 లక్షలు.

## బాధితులను పరామర్శించిన ఆళ్ల నాని

పశ్చిమగోదావరి (ప్రజాపాలన) : ఏలూరులో అస్వస్థతకు గురై.. చికిత్స అనంతరం కొలుకున్న బాధితులను డిప్యూటీ సీఎం, వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని శనివారం పరామర్శించారు. ఏలూరు టూటౌన్, తంగెళ్లమూడి ప్రాంతాల్లో బాధితుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్లి ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ప్రజలు భయాందోళన చెందనవసరం లేదని తెలిపారు. ఈ ఘటనకు కారణాలతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి ఆళ్లనాని పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో శనివారం ఉదయం నుండి రెండు అస్వస్థత కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు మొత్తం 614 కేసులు నమోదయ్యాయి. 576 మంది ఆరోగ్యం నిలకడగా ఉండటంతో డిశ్చార్జ్ చేశారు. 35 మందిని మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడ, గుంటూరు ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో రెండు యాక్టివ్ కేసులు ఉన్నాయి.

## ట్రిపుల్ ఐటీ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల




విజయవాడ (ప్రజాపాలన) : రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (RGUKT-CET) ప్రవేశ పరీక్షలు శనివారం విడుదలయ్యాయి. ఈ మేరకు ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో టాప్ టెన్ ర్యాంకుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు లేని నేపథ్యంలో టెన్త్ సిలబస్ ఆధారంగానే ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. 85,755 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్ అడ్మిషన్ కోసం ఆన్‌లైన్ ప్రాసెస్ ఏర్పాటు చేశామన్నారు. విద్య వ్యాపారం కాకూడదనే ఆన్‌లైన్ విధానం తెచ్చామని తెలిపిన మంత్రి.. మౌలిక వసతులు లేని కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో చేరేందుకు కామన్ ఎంట్రన్స టెస్ట్ నవంబర్ 28న జరిగిన విషయం తెలిసిందే.



# అర్హులైన వారందరికీ బ్యాంకు రుణాలు

- జిల్లాలో విస్తరించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులు
- సంక్షేమ పథకాలను అందించటంలో సిజిబి బ్యాంకు పనితీరు భేష్
- సంక్షేమపథకాల గ్రౌండింగ్ సమావేశంలో మాట్లాడుతున్న మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి.రామకృష్ణరెడ్డి








కారంపూడి, ప్రజాపాలన : అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బ్రహ్మనాయుడు నాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో డ్వాక్రా గ్రూపులకు మెగా రుణమేలా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ కే మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చినప్పటినుండి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరికీ రుణాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. పేదలను లక్షాధికారి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. 15 కోట్ల ముప్పై ఒక లక్ష 31 వేల రూపాయలు, ఆసరా పథకం ద్వారా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. జగనన్న తోడు పథకం కింద ఆరు వందల ఎనిమిది మంది లబ్ధిదారులకు ఆరు లక్షల 80 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వైయస్సార్ చేయూత కింద 134 మంది లబ్ధిదారులకు 1,50,00000 ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత లబ్ధిదారుల పై ఉందని ఆయన తెలిపారు. డిసెంబర్ 25వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాల పంపిణీ అందించేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు రచ్చబండ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో వెల్దుర్తి మండలం లో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన జన్మభూమి లా కాకుండా అవినీతి లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో రేషన్ మాఫియా ఎక్కువగా ఉందని ప్రభుత్వం అందించే బియ్యం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవడం లేదని ప్రతి ఒక్కరికి నాణ్యమైన రేషన్ బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో వాలంటీర్ల ద్వారా సన్న బియ్యం అందించేందుకు 63 ట్రక్కులను మూడు కోట్ల 65 లక్షల 361 రూపాయలతో కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జగనన్న తోడు క్రింద 905 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని చేయూత పథకం కింద 23 లక్షల రూపాయలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ పి. కామేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పది శాఖ పని చేస్తున్నాయని, బ్యాంకులకు వచ్చే ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 121 శాఖలో విస్తరించినట్లు ఆయన తెలిపారు. జగనన్న జీవన క్రాంతి పథకం క్రింద 167 గ్రూపులకు 25 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరో 14 కోట్లు ఇవ్వడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ప్రతి గ్రూపు కు 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. డోక్రా మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. చేయూత పథకం క్రింద గొర్రెలు మేకలు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్ డి ఎ, పి డి ఆనంద నాయక్ ,ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి,ఎంపీడీవో బాలునాయక్, తహసీల్దార్ ప్రసాదరావు, రూరల్ సిఐ ఉమేష్, పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఏపిఎం శోభన్. ఒప్పిచర్ల,కారంపూడి, పెద్ద కొదమ గుండ్ల,బ్యాంకు మేనేజర్లు సునీల్,శివ నాగ కృష్ణ, రవిత్ కుమార్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కొంగర సుబ్రహ్మణ్యం, బొమ్మి అల్లయ్య మేకల శ్రీనివాస్ రెడ్డి దుర్గి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుండా శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ వెంకట నరసయ్య, షేక్ అక్బర్, మాజీ ఎంపిటిసి రామయ్య, కొమర పిచ్చయ్య, చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



**దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో**

## నరసరాపురం ఎంపీ రఘు రామకృష్ణంరాజు దిష్టిబొమ్మ దగ్ధం





రొంపిచర్ల. ప్రజాపాలన : క్రైస్తవుల మందిరాలపై వివాదస్పద వ్యాఖ్యలు చేసిన నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజుకు పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం మర్రిచెట్టుపాలెం హైవే పై ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎంపి రఘురామకృష్ణంరాజు దిష్టిబొమ్మను దగ్ధం చేసి డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ నిధులతో నిర్మితమయ్యే చర్చిలపై నరసాపురం ఎంపీ కృష్ణంరాజు వివాదస్పద వ్యాఖ్యలుచేయడం సిగ్గుచేటని రఘురామకృష్ణంరాజుకు దమ్ము ధైర్యం ఉంటే క్రైస్తవుల ఓట్లు లేకుండా గెలవాలని రొంపిచర్లలో నిర్మితమవుతున్న చర్చిగురించి ఎంపీ స్థాయి వ్యక్తి తనహొదాను మరచి వివాదస్పదంగా మాట్లాడటం యావత్ క్రైస్తవులనందరినీ కించపరచడమేనని అంతేకాకుండా ఇళ్ళపట్టాల పంపిణీని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రిస్మస్ రోజున చేయడాన్ని కూడా క్రైస్తవ మతానికి చుడుతున్న రఘురామకృష్ణంరాజు క్రిస్మస్ రోజునే ఏకాదశి రోజని ఆరోజును అందరూ పవిత్రంగా భావిస్తారని ఆరోజున ఇళ్ళపట్టాలు పంచితే రఘురామకృష్ణంరాజుకు వచ్చిన నష్టమేదో తెలపాలని ఎంపీకంటే రఘురామకృష్ణంరాజు %=బా% ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారని డా.గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బత్తుల అంజయ్య,బత్తుల అశోక్ ,అంబటి రోశయ్య,శిఖినం ప్రభుదాసు,స్వర్ణ శ్రీనివాసరావు,స్వర్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు, సవరణలను బూత్ స్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**ఎన్నికల పరిశీలకులు శ్రీధర్ రెడ్డితో కలసి కలెక్టర్ ఆకస్మిక సందర్శన**



విజయవాడ,ప్రజాపాలన: కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 12,13 తేదీలలో బూత్ స్థాయిలో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎండి.ఇంతియాజ్ తెలిపారు. శనివారం నగరంలోని సీవీఆర్ స్కూల్, బిషప్ అజయ్య స్కూలు, ఆంధ్ర లయోల కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు శ్రీధర్ రెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనవరి 1, 2021 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావలసి వుందన్నారు ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో నమోదైన వారు చిరునామా మారిన, పేరులో సవరణలో వున్న ప్రత్యేక నమోదు కార్యక్రమంలో వారి సమీపంలోని బూత్ ఎన్నికల కేంద్రాలకు వెళ్లి బూత్ స్థాయి అధికారులను కలసి నిర్ణీత ధృవపత్రాలను అందజేసి సవరణ చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు హక్కు కలిగి వుండాలని ఇందుకు సంబంధించిన ఫారాలను కూడా బూత్ స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు శ్రీధర్ రెడ్డి బిఎఓ లతో మాట్లాడుతూ సవరణ కోసం వచ్చిన వారికి తగిన మార్గదర్శకాలు, సూచనలు ఇచ్చి సహకారం అందించాలన్నారు నిర్దిష్టమైన ఓటర్ల జాబితాను బూత్ స్థాయి వద్ద ప్రజలకు అందుబాటులో వుంచాలని ఆయన సూచించారు.

## దాతృత్వం చాటుకున్న పోలీస్ సోల్జర్స్ ఫర్ చిల్డ్రన్ బృందం...



విజయవాడ, ప్రజాపాలన: నగర శివారు కండ్రికలో ఓ బాలుడు ప్రమాదవశాత్తు వేడి నీటిలో పడి తీవ్రగాయాల పాలవ్వగా ఆ బాలుని అవస్తలు ప్రసారమాధ్యమాలలో రావటంతో విజయవాడ నగర పోలీసులు కొందరు ఏర్పాటు చేసుకున్న సోల్జర్స్ ఫర్ పూర్ చిల్డ్రన్ బృందం వెంటనే స్పందించి బాధిత బాలుని కి రూ 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నగదు మొత్తాన్ని వన్ టౌన్ ట్రాఫిక్ పోలిస్టేషన్ ఎస్ ఐ బేగ్ సిబ్బంది స్వయంగా బాలుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రి కి చేరుకొని సాయాన్ని అందించి బాలుడు చికిత్సపై వాకబు చేసారు. తామందరం ఒక వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి నెలకు కొంత మొత్తం ఇలా ఆపద లో ఉన్న పేద చిన్నారులకు తమ వంతు సాయం అందిస్తున్నామని బృంద సభ్యులు మరియు ఎస్ ఐ బేగ్ చెప్పారు.. మున్ముందు రోజులలో తమ సహచర సభ్యులతో కలిసి మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగుదేశం నేత డా.చదలవాడ హౌస్ అరెస్టు



నరసరావుపేట. ప్రజాపాలన : అమరావతి రాజధాని ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర,కార్యక్రమానికి టీడీపీ పిలుపు - గుంటూరు జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతల హౌస్అరెస్ట్ - కార్యక్రమానికి అనుమతి లేదన్న పోలీసులు - నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నేత డా.చదలవాడ అరవింద బాబు హౌస్ అరెస్ట్..

# జగ్గయ్యపేట చిరకాల వాంఛ త్రాగునీరు కృష్ణా నదీ జలాల ప్రాజెక్ట్ ప్రారంభం...

**జగ్గయ్యపేట అభివృద్ధి సామినేని కుటుంభానికే సాధ్యమైనదని పలువురి వక్తల ప్రశంస**







జగ్గయ్యపేట - (ప్రజాపాలన): జగ్గయ్యపేట పట్టణంలో నెహ్రూ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కృష్ణా నదీ జలాలు ప్రారంభోత్సవ బహిరంగ సభలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా యస్.జి.యస్ కాలేజీ నుండి ర్యాలీగా రావడం జరిగింది. జగ్గయ్యపేటలో స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తో కలిసి ముక్త్యాల నుండి 18.90 కోట్ల రూపాయల కృష్ణా నదీ జలాల ప్రాజెక్ట్ మంచినీటి పథకాన్ని లాంఛనంగా కార్యక్రమాని ఆయన ప్రారంభించి పట్టణ ప్రజలకు త్రాగు నీరుగా అందించారు. ఎఐఐబి నిధుల నుండి ప్యాకేజి 2 క్రింద 33..99 కోట్ల రూపాయల నిధులతో సమగ్ర మంచినీటి సరఫరా పైప్ లైను పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ బహిరంగ సభకి ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభాను అధ్యక్షత వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రజల 30 సంవత్సరాల చిరకాల వాంఛ ని నెరవేర్చిన ఘనత ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభాను కే దక్కుతుందని ఆయన అన్నారు. సామినేని ఉదయభాను కృషి జగ్గయ్యపేట పట్టణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో,పట్టణ ప్రజల మనస్సు చరగని ముద్ర వేసుకుందని ఆయన కొనియాడారు. జగ్గయ్యపేట అభివృద్ధిలో గత తెలుగుదేశం ప్రభుత్వం చేసింది ఏమిలేదని,ప్రజల సొమ్ముని కొలగొడటమే ధ్యేయంగా తెదేపా పనిచేసిందని,అందుకే ప్రజలు తెలుగుదేశ పార్టీకి ప్రతి పక్ష హొదాను కూడా కల్పించలేదని,జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణా జలాలు పూర్తి చేసి అందించిన ఘనత వైయస్ పార్టీకే దక్కిందని,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మ్మోహన్ రెడ్డి కృషి వల్లే జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణా జలాలు త్రాగు నీరుగా అందించటం జరిగిందని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో పట్టణానికి త్రాగునీరుగా పాలేరు నీటిని సర్దార్ సామినేని విశ్వనాథం అందించారని,ఆయన వారసత్వాని కొనసాగిస్తూ పేట ప్రజలకు సురక్షిత మైన రక్షిత మంచినీరు గా కృష్ణా నదీ జలాలను మరలా అందించిన ఘనుడు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానేనని ఆయన తెలియజేసారు. అనంతరం టిట్కో గృహాల నిర్మాణ పురాభివృద్ధిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నూజీవీడు శాసన సభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు,తిరువూరు శాసన సభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి,నందిగామ శాసన సభ్యులు మ్నొండితోక జగన్ మ్మోహన్ రావు,వైయస్ఆర్ జగ్గయ్యపేట యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్,వైయస్ఆర్ నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ మునిసిపల్ చైర్మన్ వనమా సుబ్బారావు భౌతిక కాయనికి శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి నాయకులు



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్, ఆర్యవైశ్య ప్రముఖులు వనమా సుబ్బారావు శనివారం స్వర్గస్థులయినారు. ఈ సందర్భంగా నరసరావుపేట బీజేపీ నాయకులు వారి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగినది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టిరామకృష్ణ మాట్లాడుతూ వనమా సుబ్బారావు 30 సం. లు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా,మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, మాజీ మున్సిపల్ చైర్మన్ గా నరసరావుపేట పట్టణ ప్రజలకు,వ్యాపారవర్గాలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. వారు పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ ఆప్తులుగా వుంటూ అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని,వారి మరణం నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు,వ్యాపార వర్గాలకు తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనతాపార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వనమా సుబ్బారావు భౌతిక కాయానికి బీజేపీ సీనియర్ నాయకులు వల్లెపు కృపారావు,నాగసరపు బాబు,మిరియాల నాగప్రసాద్,కామినేని హనుమంతరావు, చల్లా కోటేశ్వరరావు,తాడువాయి సతీష్, కొనికినేని పూర్ణయ్య ఘన నివాళులు అర్పించారు.

# బేటీ బచావో బేటీ పడావో"

- ఆడపిల్లలను పరిరక్షించే బాధ్యత మన అందరిదీ
- అంగన్వాడి సూపర్వైజర్ అరుణ కుమారి





బాపట్ల ప్రజాపాలన: : ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం) : సమాజంలో ఆడపిల్లలను పరి రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అంగన్వాడి సూపర్వైజర్ అరుణకుమారి పేర్కొన్నారు."బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఖాజీపాలెం పంచాయతీ శివారు మండేవారిపాలెంలో మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆడపిల్లల రక్షణలో సమాజం పాత్ర ఎంతో ఉందని చెప్పారు. ఆడపిల్లలు చదువుకుంటేనే సమాజంలో ఉన్నతంగా జీవిస్తారని అన్నారు. చదువు లేకపోతే పిల్లలు సమస్యల పరిష్కారంలో విఫలమవుతారన్న విషయాన్ని ఆడపిల్లల తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు. లింగ వివక్ష నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీ పాలెం కార్యదర్శి కళ్యాణి , అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న తోడు లబ్ధిదారులకు తోడ్పాటు అందించని కారంపూడి భారతీయ స్టేట్ బ్యాంక్

- రుణాలు మంజూరు అయినా లబ్ధిదారులకు అందని వైనం
- బ్యాంక్ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న లబ్ధిదారులు
- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి చొరవచూపి తమకు రుణాలు గ్రౌండింగ్ చేయించాలని చిరువ్యాపారులు విజ్ఞప్తి




గుంటూరు బ్యూరో..ప్రజాపాలన : దేవుడు వరమిచ్చినా పూజారి కనుకరించాడు అనే చందాగా జగనన్న తోడు లబ్ధిదారుల పరిస్థితి ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముఖ్య మంత్రి వైఎస్. జగనన్న మోహన్ రెడ్డి దూకుడు పెంచుతుంటే బ్యాంకు అధికారులు మాత్రం ప్రభుత్వ సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారని చెప్పవచ్చు చిరువ్యాపారుల కోసం ప్రభుత్వం డిసెంబర్ 2వ తేదీన జగనన్న తోడు పేరుతో మరో పథకానికి శ్రీకారం చుట్టింది ఈ పథకం ద్వారా చిరువ్యాపారులు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం సమకూర్చింది మేజర్ పంచాయతీ కారంపూడిలోని భారతీయ స్టేట్ బ్యాంకు ద్వారా సుమారు 80 మంది లబ్ధిదారులను మండల పరిషత్ అధికారులు గ్రామాలలోని సచివాలయ అధికారులు లబ్ధిదారులను గుర్తించి వారికి మంజూరు పత్రాలను కూడా సంబంధిత లబ్ధిదారులకు అందించటం జరిగింది ఈ పథకం చిరువ్యాపారులకు ఎంతో గొప్ప పథకం లబ్ధిదారులకు ప్రభుత్వమే బ్యాంకులకు వడ్డీలను చెల్లిస్తుంది ఈ పథకం కింద మంజూరు అయినా స్టేట్ బ్యాంకు లబ్ధిదారులు గ్రౌండింగ్ కాకపోవటంతో బ్యాంకుల చుట్టూ ప్రదర్శనలు చేయవలసిన పరిస్థితి కనబడుతుంది ముఖ్యమంత్రి వైయస్. జగన్ వోహన్ రెడ్డి చిరువ్యాపారులు బయట వడ్డీ వ్యాపారుల దారికి చేరకుండా వారి వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం జగనన్న తోడు అనే పేరుతో పథకాన్ని ప్రారంభించింది జగనన్న తోడు లబ్ధిదారులకు తోడ్పాటు అందించాల్సిన కారంపూడి భారతీయ స్టేట్ బ్యాంకు అధికారులు ఈ పథకం గురించి లబ్ధిదారులను పట్టించుకోవటం లేదు అన్నా విమర్శలు లబ్ధిదారుల నుండి వినిపిస్తున్నాయి ఆంధ్రబ్యాంకు మిగిలిన తదితర బ్యాంకులు ఈ పథకం కింద మంజూరు అయినా లబ్ధిదారులకు గ్రౌండింగ్ కార్యక్రమం చెప్పటినప్పటికీ స్టేట్ బ్యాంకు అధికారులు మాత్రం పథకం గ్రౌండింగ్ చేయకుండా మౌనంగా ఉంటున్నారు ప్రభుత్వం మంజూరు చేసిన తమకు పథకాలు అందవా అనే సందేహం లబ్ధిదారులలో రోజురోజుకు కనిపిస్తుంది ఇప్పటికైనా లబ్ధిదారుల గోడు బ్యాంకు అధికారులు పట్టించుకోని చిరువ్యాపారులకు చేయూత అందించవలసిన అవసరం భారతీయ స్టేట్ బ్యాంకు అధికారుల పై ఉంది.మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి.రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లేందుకు కొందరు చిరువ్యాపారులు సిద్ధంఅయ్యినట్లు సమాచారం ఇంత జరుగుతున్నా స్టేట్ బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు గ్రౌండింగ్ చేయించటంలో మండలస్థాయి అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావటం లేదు అని చిరువ్యాపారులు ప్రశ్నిస్తున్నారు పేదవర్గాల సంక్షేమం కోసం నిత్యం తపించే మన మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి జోక్యం చేసుకుని జగనన్న తోడు మంజూరు లబ్ధిదారులకు గ్రౌండింగ్ అయ్యే విధంగా చొరవ చూపాలని చిరువ్యాపారులు కోరుతున్నారు. ఈ విషయమై ఆంధ్రఖ్యాతి ప్రతినిధి కారంపూడి స్టేట్ బ్యాంకు మేనేజర్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా జగనన్న తోడు లబ్ధిదారులకు గ్రౌండింగ్ చేయమని తమ శాఖ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందలేదు అని ఆదేశాలు అందినవెంటనే లబ్ధిదారులకు రుణాలను అందిస్తాం అని అయన తెలిపారు.

## గౌహతి ఎక్స్ ప్రెస్‌ను పీలేరులో ఆపాలి




### ప్రజా సంఘాల డిమాండ్

పీలేరు (ప్రజాపాలన) : ఈనెల7వ తేదీ నుండి నాగర్ కోయిల్ నుండి ముంబై వరకు ప్రారంభమైన గౌహతి ఎక్స్ ప్రెస్ రైలు పీలేరులో ఆపాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పీలేరు రైల్వే స్టేషన్ మాస్టర్ రామ్మూర్తి కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ కేంద్రం అని చుట్టుపక్కల సువమారు 15 మండలాలు పీలేరు కేంద్రంగా వ్యాపారం గాని రాకపోకలు కొనసాగిస్తారని, పీలేరు కేంద్రానికి సమీపం సదుములో రాజంపేట ఎంపీ వెంకటమిథున్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసముందని, పీలేరు వ్యాపారకేంద్రమని, సమీపములో గల కలికిరి విద్యా హబ్ అని, పీలేరు ప్రాంతం నుండి ఎంతోమంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ముంబైలో ఉద్యోగరీత్యా ఉంటున్నారని, ఆదాయపరంగా పీలేరు రైల్వే స్టేషన్ ఆదాయంలో ముందుందని కాబట్టి పీలేరు రైల్వే స్టేషన్ లో గౌహతి ఎక్స్ ప్రెస్ రైలుకు స్టాపింగ్ పెట్టాలని లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ప్రజా సంఘ నాయకులు హెచ్చరించారు.అనంతర పీలేరు రైల్వే స్టేషన్ మాస్టర్ కి వినతి పత్రం సమర్పించి పైఅధికారుల దృష్టికి వెంటనే తీసుకు పోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు యుటిఎఫ్ నాయకుడు జి.రాధాకృష్ణ, అడ్వకేట్ డాక్టర్ రాయల సుధాకర్, సాంఘిక సేవకుడు జానం గంగిరెడ్డి, ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు అమీరుల్లా, మాల మహానాడు నాయకుడు తుమ్మల ధరణి కుమార్, మేము సైతం సమాజం కోసం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షాహిన్ షా, బీసీ నాయకుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఉమెన్స్ పార్టీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా ఎస్.దివ్య




కర్నూలు (ప్రజాపాలన) :కర్నూలు జిల్లా నేషనల్ ఉమెన్స్ పార్టీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా విద్యార్థిని ఎస్.దివ్య, కర్నూలు పట్టణానికి చెందిన కొత్తపేట వార్డు ఇన్చార్జిగా కర్నూలుకు చెందిన మహిళ బి.ప్రసన్న నియమితులయ్యారు. వీరు నేషనల్ ఉమెన్స్ పార్టీ సిద్ధాంతాలు మరియు పార్టీ చేసే సామాజిక కార్యక్రమాలు చూసి ఆకర్షితులై ఈ రోజు కర్నూలు జిల్లా నేషనల్ ఉమెన్స్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు హసీనా బేగం చేతులమీదుగా కండువాలు వేయించుకొని పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఉమెన్స్ పార్టీ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ మేరీ, యూత్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ మరియు కార్యాలయ సిబ్బంది మధు,అనిత,సిమ్రాన్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడిపై దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

### తెలుగు యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ డిమాండ్




చిత్తూరు (ప్రజాపాలన) : తంబల్లపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పై వైసీపీ శ్రేణులు చేసిన దాడి ప్రజాస్వామ్య వాదానికి గొడ్డలి పోటులాంటి చర్యని తెలుగు యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఎద్దేవాచేశారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు,ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ ఎమ్మెల్యే, బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత అయిన శంకర్ యాదవ్ పై జరిగిన అమానవీయ దాడిని బీసీల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నామని ఆయన అన్నారు. ఓ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యేకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే.. సామాన్యుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదని విమర్శించారు.శంకర్ యాదవ్‌కు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలే కుండా ఇలంటి దౌర్జన్యాలు,దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. బీసీలను అణచివేతకు గురిచేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతా మని హెచ్చరించారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తా మని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదండ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాయత్రి యాదవ్, నాయకులు నరసింహాయాదవ్, చిట్టిబాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలు జాతీయ రహదారిపై ర్యాలీ





కంచికచర్ల12డిసెంబర్.ప్రజాపాలన: కంచికచర్ల మం డలం కేసర టోల్ ప్లాజా వద్ద ఢిల్లీలో జరుగు తున్న రైతుల నిరసనలకు మద్దతుగా నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించడం జ రిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత పరమేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల నిరంకుశ పాలన అమలు చేస్తుందని రైతు చట్టాలను వెంటనే స్మరించుకోవాలి అని అలాంటి చట్టాలను రైతులపై భారం గా మారుతున్నాయని వారి జీవితాలతో చెల గాటమాడుతున్న బిజెపి నాయకులకు రానున్న ఎల క్షన్ లో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నేత ప్రజలకు పిలు పునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సానుభూతి పరులు పాల్గొన్నారు.

## పండ్ల అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



పెనుగంచిప్రోలుడిసెంబర్12(ప్రజాపాలన):పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసివున్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు కార్తీక మా స ప్రత్యేక అలంకారములలో భాగంగాశనివారంఅమ్మవారు స్వామి వారు పండ్ల అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని భక్తులు స్వామి వారు మరి యు అమ్మవారి ని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ వి ఎస్ ఎస్ మూర్తి ప్రకటన చేశారు.

## శని త్రయోదశి పూజలు



పలమనేరు (ప్రజాపాలన) : పలమనేరు పట్టణంలోని గంటావూరు వద్ద గల ప్రత్యేక శనీశ్వర స్వామివారి ఆలయంలో శని త్రయోదశిని పురస్కరించుకొని తైలాభిషేకం పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ ఆలయంలో శనేశ్వరుడు జ్యేష్టాదేవి సమేత నాగా శాంతి రూపంలో దర్శనం ఇవ్వడం వలన అధిక సంఖ్యలో భక్తులు ఆలయంలో స్వామివారు ప్రసన్నం కోసం ఈ ఆలయానికి తరలి వస్తారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పట్టణ పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

## దోకిపర్రు గ్రామంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



దోకిపర్రు,ప్రజాపాలన: కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు గ్రామంలో గల శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్వామి వారిని దర్శించుకున్నారు . శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులైన మెగా కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేదపండితుల వేదమంత్రాల మధ్య పూర్ణకుంభంతో పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికారు. వేదపండితులు పవన్ కళ్యాణ్ కు ఆశీర్వచనాలు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందం కలిగించిందని,వచ్చే రోజుల్లో ఈ పుణ్యక్షేత్రం రాష్ట్రం లోనే అతి ముఖ్యమైన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తుందని మరియు ఈ కార్యక్రమానికి తనని ఆహ్వానించి, స్వామి వారి దర్శనభాగ్యాన్ని కలిగించిన మెగా కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ రాకతో చుట్టూ ప్రక్కలనుండి జనసేన కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలివచ్చారు.

## జర్నలిస్ట్ ను , బి. సి నాయకుడిని కొట్టిన రేషన్ మాఫియాపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

### జాతీయ బి.సి సంఘం నాయకులు



చిలకలూరిపేట :ప్రజాపాలన : నియోజకవర్గంలో బీ.సీ సంఘం నాయకులు జర్నలిస్టు పల్లపు శివ పొలయ్యను రేషన్ మాఫియా పావులూరి రామయ్య మరియు వారి అనుచరులు కోట్టి బెదిరించిన సంఘటన పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్య తీసుకో పోవడం ఏమిటని జాతీయ బి.సి సంక్షేమ సంఘం నాయకులు ప్రశ్నించారు. చిలకలూరిపేట లో మీడియాలో జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు పృథ్వి రాజ్, మాట్లాడుతూ 25 రోజుల క్రితం బీ.సీ నాయకుడు శివ పొలయ్య ను తిమ్మాపురం రేషన్ మాఫియా వారు కొట్టిన విషయాన్ని జిల్లా అధికారులకు, డివిజన్ అధికారుల కు జిల్లా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. కానీ ఇంత వరకు రేషన్ మాఫియాపై ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. రేషన్ మాఫియా ఆగడాలను అరికట్టాల్సిన వారికి కొందరు అండగా ఉంటున్నారని.. బీ.సీ నాయకుడు మరియు జర్నలిస్ట్ ను కొట్టిన వారిపై చర్య తీసు కోలేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బీ.సీ నాయకులు ఏం. పృద్వి సాయి తెలిపారు. ఈ సమావేశంలో యువజన కార్యదర్శి గోపి ,విద్యార్థి విభాగం నాయకులు దుర్గా, సాయి, తేజ, సాయి పాల్గొన్నారు.

## ఇండియన్ పేటెంట్ హక్కులు పొందిన సెయింట్ ఆన్స్ ప్రొఫెసర్



వేటపాలెం, ప్రజాపాలన: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో సి.యస్.సి విభాగ అధ్యాపకుడు డాక్టర్ ఎ వీరాస్వామి కు ఇండియన్ పేటెంట్ హక్కులు పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన తమ కళాశాల ప్రొఫెసర్ కు 'హై లెవల్ సెక్యూర్డ్ కాన్ఫిడెన్సియల్ డేటా ట్రాన్స్ మిషన్ సిస్టమ్ విత్ షో, స్టెన్నో అప్రోచ్' అనే అంశంపై ఇండియన్ పేటెంట్ హక్కులు పొందినట్లు తెలిపారు. ఈ ఆధునిక మిలిటరి ఆపరేషన్స్ మరియు బ్యాకింగ్ కార్యకలాపాలలో డేటా ట్రాన్స్ మిషన్ కార్యకలాపాలలో డేటా సెక్యురిటికి తోర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ పేటెంట్ హక్కులు పొందిన డాక్టర్ ఎ. వీరాస్వామిని సి.యస్.సి విభాగాధిపతి డాక్టర్ వి హరిణి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విధ్యార్ధులు అభినందనలు తెలియజేశారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 13, డిసెంబర్ 2020

## ప్రజాస్వామ్యమే మానవహక్కులకు రక్షణ

డిసెంబర్ 10ని అంతర్జాతీయ మానవ హక్కుల దినంగా ఐక్య రాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా పాటిస్తుంది. డిసెంబర్ 10న యూనివర్సల్ హ్యూమన్ డిక్లరేషన్‌ను ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. మానవ నాగరికత మొదలైనప్పటి నుంచి మనుషులు తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు. చాలాకాలం వరకు రాజును దైవాంశ సంభూతుడిగా భావించారు. 1215 బ్రిటన్‌లో మాగ కార్టా ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిందని చెప్పాలి. 1776లో అమెరికా ప్రజల స్వాతంత్ర్య ప్రకటన జీవనం, స్వేచ్ఛా, సంతోషాలకు ప్రాముఖ్యత నిచ్చింది. 1789 ఫ్రెంచ్ విప్లవం యొక్క స్వేచ్ఛా, స్వాతంత్రం, సౌభ్రాతృత్వ నినాదం ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య కాంక్షలకు స్ఫూర్తి నిచ్చింది. 1917 రష్యన్ విప్లవం సోవియట్ రష్యాను ఏర్పరచి మొత్తం మానవ నాగరికతనే విప్లవీకరించి ఒక మనిషిని మరో మనిషి దోపిడీ చేసే వ్యవస్థకు అంతం పలికింది. రెండు ప్రపంచ యుద్ధాలు విధ్వంసం, మరణాలు, బాధలు, కన్నీళ్లకు కారణమయ్యాయి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత ఏర్పడిన ఐక్య రాజ్య సమితి మానవ హక్కులకు ప్రాధాన్యతను ఇచ్చింది. డిసంబర్ 10, 1948న జనరల్ అసెంబ్లీ ఆమోదించిన సార్వజనీన మానవ హక్కుల ప్రకటనకు తప్పకుండా కట్టుబడి ఉండాలన్న నిబంధన ఏమీలేకున్నా ఈ డిక్లరేషన్ స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 60 మానవ హక్కుల చట్టాలు వచ్చాయి. మానవ హక్కులకు ఇవి అంతర్జాతీయ ప్రమాణాలుగా నిలిచాయి. మన దైనందిన జీవితంలో మానవ హక్కులకు ఉన్న ప్రాధాన్యతను కూడా ఇవి తెలియ చేసాయి. మన దేశంలో 1993లో మానవ హక్కుల రక్షణ చట్టం వచ్చింది. దీని ద్వారా జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను అలాగే రాష్ట్రాల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లను ఏర్పర్చారు. ఈ కమిషన్‌లకు కేవలం సిఫారసు చేసే అధికారాలు మాత్రమే ఉన్నాయి. 1993 మానవ హక్కుల చట్టంలో చాలా లొసుగులు, బలహీనతలు ఉన్నాయి. వీటిని సవరించి మానవ హక్కుల కమిషన్‌లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. ఐక్య రాజ్య సమితి డిసెంబర్ 18, 1992న మైనారిటీలకు సంబంధించిన హక్కులపై ఒక ప్రకటనను ఆమోదించింది. అప్పటి నుంచి డిసెంబర్ 18ని మైనారిటీల దినంగా పాటించడం జరుగుతూ మత సామరస్యం, మైనారిటీల హక్కుల పట్ల గౌరవం, అవగాహనను కలిగించే పలు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

ఈ నేపథ్యంలో మన దేశంలో మానవ హక్కులు, మైనారిటీల హక్కుల స్థితి గురించి చర్చించు కోవాల్సిన అవసరం ఉన్నది. స్వీడన్‌కు చెందిన వి-డమ్ సంస్థ ఇచ్చిన డెమొక్రసీ నివేదిక భారతదేశం ప్రజాస్వామ్య దేశమన్న హోదాని కోల్పోయే స్థితిలో ఉన్నదని చెప్పింది. ప్రతిపక్షాలు, మీడియా, పౌర సమాజం యొక్క పాత్ర రోజు రోజుకు తగ్గిపోతున్నదని ఈ నివేదిక తెల్పింది. ఏకానమిస్ట్ పత్రిక 2019లో ప్రచురించిన డెమొక్రసీ ఇండెక్స్‌లో భారతదేశం స్థానం 10 ర్యాంకులు తగ్గి 51వ ర్యాంక్‌లో ఉంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత మానవ హక్కుల ఉల్లంఘనలు సర్వసాధారణమైపోయాయి. 2019లో మరోసారి అధికారంలోకి వచ్చాక ఇవి మరింత పెరిగాయి. జాతీయత, మతం పేరు మీద ప్రజలలో భావోద్వేగాలు ప్రేరేపించి ప్రజలను విభజించే రాజకీయాలు పెరిగాయి. ఆగస్ట్ 5, 2019న ఆర్టికల్ 370, 35ఏ లను రద్దు చేసి జమ్ము - కాశ్మీర్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చేశారు. మాజీ ముఖ్య మంత్రులను, రాజకీయ పార్టీల ప్రముఖులందరిని జైళ్ళలో వేశారు. పౌర స్వేచ్ఛను అడ్డుకున్నారు. ఇంటర్నెట్‌తో సహా అన్ని రకాల సమాచార వ్యవస్థలను రద్దు చేశారు. మిలిటరీ జోక్యం పెరిగింది. సమాచార హక్కు చట్టాన్ని సవరించారు. సమాచార కమిషనర్‌ల పదవీ కాలం, వేతనాలు, సర్వీస్ కండిషన్‌లను నిర్ణయించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కట్టబెట్టారు. ఇది సమాచార కమిషన్‌ల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుంది. అలాగే అన్‌లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ ఏక్ట్ (యూఏపీఏ)కు కూడా సవరణ చేసారు. అసమ్మతిని తెలియ చేసేవారిని, ప్రభుత్వ విధానాలు విమర్శించే వారిని అలాగే సాధారణ పౌరులను ఎవరినైనా కూడా తీవ్రవాదులుగా పరిగణించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఈ సవరణ వల్ల సంక్రమించింది. సిటిజన్ షిప్ యాక్ట్‌కి కూడా 2019 డిసెంబర్ 11న సవరణలు చేశారు. నేచురలైజేషన్, రిజిస్ట్రేషన్‌ల ద్వారా చట్ట విరుద్ధంగా వలస వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడాన్ని ఈ సవరణలు అనుమతిస్తాయి. అయితే 2014 డిసెంబర్ 31 వరకు వలస వచ్చిన హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పారశీలకు మాత్రమే పౌరసత్వాన్ని ఇస్తారు. పౌరసత్వం కోసం భారత దేశంలో నివసించే కాలాన్ని 11ఏండ్ల నుంచి ఐదేండ్లకు తగ్గించారు. ముస్లిం మైనారిటీల పట్ల ఇది వివక్షను చూపిస్తుంది. వ్యూహాత్మకంగా మూడు ముస్లిం దేశాల నుంచి వలస వచ్చిన హిందూ, ఇతర ముస్లిమేతరులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. నాలుగు ఇతర పొరుగు దేశాలను కూడా మినహాయించారు. జాతీయ పౌరసత్వ రిజిస్టర్‌ను తయారు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. 130కోట్ల పౌరుల వివరాలను ఇది తెలియచేస్తుంది. ఈ రిజిస్టర్ నుంచి తొలగించబడ్డ ముస్లింల పరిస్థితి ఏమిటీ అన్న ప్రశ్నకు సమాధానం లేదు. సీఏఏకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఢిల్లీ షాహీన్‌బాగ్‌లో నిరసనలు చాలా కాలం కొనసాగాయి. అనేక యూనివర్సిటీలలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ ప్రక్రియను తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వం ఆపివేసింది. కానీ ఏ క్షణంలోనైనా ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించే అవకాశాలున్నాయి. ప్రజాస్వామ్య, పౌర హక్కులు ఎన్నడూ లేనంతగా దాడులకు గురవుతున్నాయి. మానవ, పౌర హక్కుల కార్యకర్తలు, పర్యావరణ కార్యకర్తలు, రచయితలు, కవులు, కళాకారులు తమ కార్యకలాపాలను కొనసాగించడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీరిలో చాలా మందిని ఏ నేరారోపణ లేకుండానే అరెస్టులు చేస్తున్నారు. ప్రధాన మంత్రికి బహిరంగలేఖ రాసినందుకు 49మంది ప్రముఖుల మీద రాజ్యధిక్కరణ నేరం కింద కేసులు పెట్టారు. తర్వాత దీనిని ఉపసంహరించారు.

ఎల్గార్ పరిషద్ కేసులో 16మంది ప్రముఖులపై యూఏపీఏ క్రింద చార్జ్ షీట్ చేశారు. వీరంతా పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసినవారు. ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా ఉండే ఎన్‌జీవోలకు వచ్చే సహాయాన్ని, ఫండింగ్‌ను ఫారిన్ కరెన్సి రెగ్యులేషన్ ఏక్ట్ ద్వారా అడ్డుకుంటున్నారు. లేబర్ కోడ్స్‌ను ఆమోదించి కార్మిక హక్కులను కాలరాచే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. అటవీ హక్కుల రక్షణ చట్టం క్రింద ఆదివాసులకున్న రక్షణను సుప్రీం కోర్టు తిరస్కరించడంతో 20లక్షల గిరిజనులు, అడవులలో నివసించే వారు తమ జీవనోపాధిని కోల్పోవడమే కాక నిర్వాసితులయ్యే ప్రమాదమున్నది. మైనారిటీలు, తెగలకు వ్యతిరేకంగా విద్వేష పూరిత ప్రచారాలు, నేరాలు పెరుగుతున్నాయి. దళితులు, గిరిజనుల మీద కూడా దాడులు పెరిగాయి. కులం, లింగ ఆధారిత నేరాలు కూడా పెరుగుతున్నాయి. లైంగిక నేరాలు, గృహ హింస కూడా పెరుగుతున్నది. రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖులు మీద లైంగిక నేరాలు చేసినట్టుగా పలు ఆరోపణలు వచ్చాయి. పని ప్రదేశంలో కూడా లైంగిక నేరాలు పెరుగుతున్నాయి. హతరాస్ లాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. తప్పుడు వార్తలు ప్రచురించడం ద్వారా ఉద్వేగపూరిత అంశాలపైన ప్రజలను సమీకరించే ప్రయత్నం మీడియా చేస్తున్నది. టీఆర్‌పీ స్కామ్ మీడియా యొక్క వికారపు పార్శ్వాన్ని చూపించింది. కేసులు బెంచ్ మీదకి రాకుండా వందలాది మంది జైళ్ళలో మగ్గుతుంటే రిపబ్లిక్ చానెల్ అధిపతికి మాత్రం కొన్ని రోజుల్లోనే జైలు నుంచి విడుదలవుతాంరు. భిన్నాభిప్రాయాలు ఉన్న వారిని సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ట్విట్టర్‌ల ద్వారా వేధిస్తూ వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ధోరణులు కూడా బాగా పెరిగాయి. మానవ హక్కుల స్థితి ఈరోజు చాలా క్లిష్టంగా ఉన్నది. మానవ హక్కులకు భంగం కలిగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు. సరళీకృత ఆర్థిక విధానాలు అంతరాలను, అసమానతలను పెంచాయి. సమాజంలో వివాదాలు, విభజనలు పెరిగాయి. సమాజంలో శాంతి సామరస్యాలను పోలీస్, సైన్యం తీసుకురాలేవు. ఎన్‌జీవోలు, కార్మిక సంఘాలు, మీడియా, ఇతర వృత్తి సంస్థలు పౌర హక్కులను కాపాడే ప్రయత్నం చేయాలి. పౌర సమాజం ఒత్తిడి ద్వారానే ఎన్నో ప్రగతి శీల చట్టాలు వచ్చాయి. పౌర స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులు మాత్రమే పౌర సమాజానికి బలం ఇస్తాయి. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే మానవ హక్కులు, ప్రజా స్వామ్య హక్కులను కాపాడుకోగలుగుతాం.

# ముందున్నది మహోద్యమం


రైతు సంఘాలు డిసెంబరు 8న భారత్ బంద్ జరపమని ఇచ్చిన పిలుపు దిగ్విజయంగా అమలు జరిగింది. రైతుల ఉద్యమానికి, వారి డిమాండ్లకు ప్రజలు పూర్తిగా అండగా నిలిచారని ఇది స్పష్టం చేస్తోంది. పలు చోట్ల బంద్ పిలుపుకు ప్రజలు తమంతట తాముగా స్పందించారు. చాలా విస్తృత స్థాయిలో సమాజంలోని వివిధ తరగతుల ప్రజలు బంద్‌కు మద్దతు తెలిపారు. కార్మిక సంఘాలు, వర్తక సంఘాలు, ట్రాన్స్‌పోర్ట్ సంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళా సంఘాలు, పలు ఇతర సంస్థలు బంద్‌లో పాల్గొన్నాయి. రైతుల విషయంలో మోడీ ప్రభుత్వం ఏకాకి అయిందన్న విషయాన్ని ఇవన్నీ సూచిస్తున్నాయి. దాదాపుగా అన్ని బిజెపి యేతర ప్రతిపక్ష పార్టీలూ ఈ ఉద్యమానికి తమ మద్దతు తెలియజేయడం గమనార్హం. ఇంతవరకూ కేంద్రంలో బిజెపి తీసుకున్న ఏ విధానపరమైన చర్యనూ స్పష్టంగా వ్యతిరేకించడానికి ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ముందుకు రాలేదు. కాని ఈ సందర్భంలో మాత్రం అవి తీసుకున్న వైఖరి ప్రత్యేకంగా మనం గమనించాలి. తెలంగాణ లోని టిఆర్ఎస్ బంద్‌ను జయప్రదం చేయడానికి చురుకుగా పని చేసింది. ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం రైతుల మనోభావాలను గౌరవిస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలను, విద్యా సంస్థలను, ప్రజా రవాణాను మధ్యాహ్నం ఒంటి గంట వరకూ బంద్ చేసింది. ఒడిశాలో కూడా బిజెడి బంద్ పిలుపుకు మద్దతు ప్రకటించలేదు కాని రైతాంగం డిమాండ్లను బలపర్చింది. అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు మూతబడ్డాయి. వివిధ రాజకీయ శక్తుల నుండి విస్తృతంగా అందిన మద్దతు వెనుక వర్గ విభజన స్పష్టంగా ఉంది. కార్పొరేట్లకు అనుకూలంగా చేసిన వ్యవసాయ చట్టాలు ఒకవైపున బడా బూర్జువా వర్గానికీ, ఇంకొక వైపున ధనిక రైతులతో సహా యావత్తు రైతాంగానికీ మధ్య ఘర్షణకు కారణమయ్యాయి. పెట్టుబడిదారీ భూస్వాముల మధ్య కూడా ఒక చీలిక ఏర్పడింది. అందుకే దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీలూ మూకుమ్మడిగా రైతులకు మద్దతునిచ్చాయి. రైతాంగానికీ, కార్మిక వర్గానికీ ఉండే ప్రయోజనాలు ఏకోన్ముఖంగా సాగుతున్నాయన్నది వర్గ పరంగా చూసినప్పుడు కనిపించే రెండవ ముఖ్యమైన అంశం. గత పార్లమెంటు సమావేశాల్లో మూడు వ్యవసాయ చట్టాలను, మూడు కార్మిక కోడ్‌లను మోడీ ప్రభుత్వం వెంటవెంటనే, హడివుడిగా ఆమోదింపజేసుకున్న తీరు ఆ ప్రభుత్వం ఎంత నగంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందో కళ్ళకు కట్టినట్టు కనిపించింది. ఈ జంట దాడులకు వ్యతిరేకంగా పోరాటంలో కార్మికులూ, రైతులూ ఐక్యంగా కదులుతున్నారు. ఈ ఏడాది జూన్ నెలలో తొలుతగా ఆర్డినెన్సుల రూపంలో వ్యవసాయ చట్టాలను మోడీ ప్రభుత్వం జారీ చేసింది. ఆ తర్వాత సెప్టెంబరులో బిల్లుల రూపంలో వీటిని పార్లమెంటులో ప్రవేశ పెట్టింది. అన్ని పార్లమెంటు సాంప్రదాయాలనూ బేఖాతరు చేస్తూ వాటికి ఆమోద ముద్ర వేయించుకుంది. ఆర్డినెన్సులు జారీ చేసినప్పుడే ప్రభుత్వం తన ఉద్దేశం ఏమిటో స్పష్టంగా చెప్పింది. నిత్యావసర సరుకుల చట్టానికి సవరణలు తెచ్చి వ్యవసాయ ఉత్పత్తులనన్నింటినీ నిత్యావసర సరుకుల జాబితా నుండి తొలగించింది. ఆ సందర్భంగా "ఈ విధంగా ఉత్పత్తి చేయడానికి, నిల్వ చేయడానికి, తరలించడానికి, సరఫరా చేయడానికి కల్పించిన స్వేచ్ఛ వలన ఆర్థిక కార్యకలాపాల స్థాయి పెరిగి ప్రైవేటు రంగం నుంచి, విదేశాల నుంచి ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడానికి తోడ్పడుతుంది" అని ఆ సందర్భంగా ప్రకటించింది. మొత్తంగా ఈ మూడు చట్టాలూ కలిసి మన వ్యవసాయ మార్కెట్లపై ఎటువంటి నియంత్రణా లేకుండా చేస్తాయి. మార్కెట్లపై రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి అదుపూ ఉండదు. కార్పొరేట్ అగ్రి బిజినెస్ రాబందులు, బడా వ్యాపారులు ప్రవేశించి, ఎటువంటి అదుపూ లేకుండా వారిష్టం వచ్చినట్టు చెలరేగడానికి అవకాశం కల్పిస్తాయి. ఈ ఆర్డినెన్సుల వలన రాబోయే ముప్పు ఏమిటో రైతాంగం ముందే అర్థం చేసుకున్నారు. జూలై నెలలోనే ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. అఖిల భారత కిసాన్ సంఘర్ష్ సమన్వయ కమిటీ ఆగస్టు 5న 'జైల్ భరో'కు పిలుపునిచ్చింది. దానికి కార్మిక సంఘాలు మద్దతు పలికాయి. 25 రాష్ట్రాల్లో, 600 జిల్లాల్లో లక్షలాది మంది ఈ పిలుపులో పాల్గొన్నారు. పంజాబ్‌లో రైల్ రోకో కార్యక్రమం అక్టోబరు ఒకటవ తేదీన మొదలైంది. సంయుక్త కిసాన్ మోర్చా నవంబరు 26న "ఢిల్లీ చలో" పిలుపునిచ్చింది. అదే రోజున కేంద్ర కార్మిక సంఘాలన్నీ జనరల్ సమ్మెకు పిలుపిచ్చాయి. ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఆ దెబ్బకు కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల ప్రతినిధులతో చర్చలు మొదలుబెట్టింది. మూడు దఫాలు ఈ చర్చలు జరిగాక ప్రభుత్వం ఈ మూడు చట్టాలను కాని, విద్యుత్ చట్టాన్ని కాని ఉపసంహరించుకునేందుకు సిద్ధంగా లేదని స్పష్టమైంది. నిరసనలను ఎగదోసి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నది ప్రతిపక్షాలేనంటూ ప్రధానమంత్రి ఆరోపించారు. ఇప్పుడున్న చట్టాలన్నీ గత శతాబ్దపు కాలం చెల్లిన చట్టాలని, అవి ప్రస్తుత శతాబ్దానికి పనికిరావని ఆయన ప్రకటించాడు. తన కార్పొరేట్-అనుకూల చర్యలను వేటినీ వెనక్కు తీసుకునేది లేదని ప్రభుత్వం తెలియజేసింది. కార్పొరేట్ మీడియా బడా పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలకు అనుగుణంగా వకాల్తా పుచ్చుకుంది. దృఢంగా నిలబడి రైతుల డిమాండ్లను తిరస్కరించమని ప్రభుత్వాన్ని కోరుతోంది. డిసెంబరు 9 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక సంపాదకీయం ఈ వైఖరిని ప్రతిబింబిస్తోంది. "ప్రభుత్వం గనుక కనీస మద్దత్తు ధరమీద కాని, వ్యవసాయ చట్టాల విషయంలో గాని నిరసనకారుల వత్తిడికి లొంగి వెనక్కి తగ్గితే అది ఈ దేశంలో ఏవైనా కొన్ని గ్రూపులు రాజధానిని ముట్టడించి సంస్కరణల ప్రక్రియను దెబ్బ తీయవచ్చునన్న తప్పుడు సంకేతాలనిస్తుంది" అని ఆ సంపాదకీయం పేర్కొంది. చర్చలు విఫలం కావడంతో రైతు సంఘాల ఐక్య వేదికకు పోరాటాన్ని కొనసాగించడం అనివార్యం అయింది. ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన ప్రతిపాదనలను తిరస్కరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలన్న నిర్ణయాన్ని ఐక్యవేదిక తీసుకుంది. రైతులు ప్రదర్శిస్తున్న ఈ అపూర్వమైన ఐక్యతను మరింత బలోపేతం చేయాలి. అప్పుడే ఈ ఉద్యమంలో చీలికలు తేవాలన్న ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టగలం. అన్ని తరగతుల శ్రామిక ప్రజలూ చురుకుగా కదిలి మద్దతునందించడం ద్వారా ఈ ముఖ్యమైన రైతాంగ పోరాటానికి తోడ్పాటునివ్వాలి. దాని బలం పెంచాలి. అలా మద్దతును అందించడంతో బాటు వ్యవసాయ చట్టాలకు కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలను రెండింటినీ ఒకే ఉమ్మడి పోరాటంగా పెంపొందించాలి. ఇది కార్మిక వర్గం ముందున్న ప్రత్యేక కర్తవ్యం.

## మంచి సంకల్పాలతోనే మనశ్శాంతి



మన చుట్టూ ఉన్న సమాజంలో నిరాశ, నిస్పృహతో ఉన్న వ్యక్తులు ఎందరో కనిపిస్తూ ఉంటారు. వారు చేసే పనుల్లో కూడా అవి ప్రతిబింబిస్తూ ఉంటాయి. 'నేను చాలా డిప్రెషన్‌లో ఉన్నా'నని చాలా మంది చెబుతూ ఉంటారు. అలా చెబుతూ వారు నిజంగానే డిప్రెషన్‌లో మునిగిపోతారు. దీనికి అసలైన కారణాలేమిటో, ఈ పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో వారు ఆలోచించరు. మనిషి సంతోషంగా ఉండాలన్నా, కోరుకున్న భాగ్యాలు చేకూరాలన్నా సంకల్పం మంచిదై ఉండాలి. మాట మంచిగా ఉండాలి. దైవికమైన ఆకర్షణలకు అతీతంగా, ఎలాంటి వ్యామోహాలూ లేకుండా ఉంటే పరమాత్ముడికి ఇష్టులవుతారు. సర్వశక్తి సంపన్నులవుతారు. ప్రేమ, దయ, క్షమ లాంటి దైవీ లక్షణాలతో నిండుగా ఉంటారు. ఉద్యోగం చేస్తున్నా, వ్యాపారం చేస్తున్నా నిమిత్తమాత్రులమనే భావనతో ఉండవచ్చు. సేవ చేస్తున్నామనే ఆలోచన మనసులో ఉంటే ఎంతో మార్పు వస్తుంది. మానవులందరికీ నిరాకారుడైన పరమాత్మే తండ్రి. ఆయనతో మనం తండ్రితో ఉండే అనుబంధం కలిగి ఉండాలి. ఉదయం 'బాబా' అంటూ ఆయనకు శుభోదయాన్ని (గుడ్‌మార్నింగ్) చెబుతూ లేవడం ఎంత బాగుంటుంది! అలాగే 'నేను శాంతిని కోరుకొనే ఆత్మను' అని భావించుకోవాలి. 'నేను ఎవరి నుంచీ ఏదీ ఆశించను, నేను ఇచ్చేవాడినే తప్ప పుచ్చుకొనేవాడిని కాను' అని మనకు మనం చెప్పుకోవాలి. శరీరానికి కాస్త అస్వస్థత ఉండొచ్చు. కానీ 'నేను పరిపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాను' అని చెప్పుకోవడం వల్ల సానుకూలమైన ప్రతిస్పందనలు మనలో ఏర్పడతాయి. ఉత్సాహంగా పని చెయ్యగలుగుతాం. 'నా కుటుంబంలో అందరం కలిసి మెలిసి ఉన్నాం. అందరూ అభిమానంగా, మంచి సంబంధాలతో ఉంటున్నాం, ఉంటాం' అని ప్రతిఒక్కరూ అనుకుంటే కుటుంబ బాంధవ్యాల్లో కలహాలున్నా అవి సమసిపోతాయి. 'ఉద్యోగమైనా, వ్యాపారమైనా నేను సేవగా భావించి చేస్తాను, దానివల్ల ఇతరులకు శాంతినీ, సుఖాన్నీ అందిస్తున్నాను' అని అనుకుంటే ఒత్తిడులూ, డిప్రెషన్లూ ఉండవు. ఇలాంటి సంకల్పాలు చేసుకొని, ఆ రోజును సామరస్యంగా, ప్రశాంతంగా ఎలా గడపాలనుకుంటున్నారో ఊహించుకోండి. ఆరోగ్యవంతమైన శరీరం, చక్కని కుటుంబం, ఇతరులకు మంచి చేసే పని, ఆహ్లాదకరమైన వాతావరణం... ఇవన్నీ ఊహించుకొని రోజును మొదలుపెడితే అంతా సవ్యంగా సాగుతుంది. పొగడ్తలూ, పేరు, గౌరవం, ఆడంబరాలూ... ఇవేవీ ఇవ్వలేని మనశ్శాంతి కలుగుతుంది. ఆత్మలో మూడు విభాగాలు ఉంటాయి. అవి మనసు, బుద్ధి, సంస్కారం. మనసు ఆలోచనలు చేస్తుంది. సంకల్పాలు చేస్తుంది, బుద్ధి దాన్ని దృశ్యరూపంలోకి మారుస్తుంది. అప్పుడే అనుభవం మొదలవుతుంది. ఆ అనుభవం ఆత్మలో నమోదు అవుతుంది. అలా నమోదు అయినదే మన కర్మలలో ప్రతిఫలిస్తుంది. కర్మల ద్వారా... అంటే మనం చేసే పనుల ద్వారా మనకు రాబోయే భాగ్యం ఏమిటన్నది నిర్ధారణ అవుతుంది. కాబట్టి మంచి సంకల్పాలు చేసుకోవాలి. వాటిని ఆచరించాలి.

# బాధ్యతాయుత స్వీడన్ ప్రజాస్వామ్యం




స్వీడన్ అవినీతి రహిత, నైతిక విలువల, బాధ్యతాయుత ప్రజాస్వామ్యం. పారదర్శక సమాజం. స్వీడిష్ ప్రజలు జాతీయతకు చాలా ప్రాధాన్యతను ఇస్తారు. అంతర్జాతీయతనూ సమానంగా గౌరవిస్తారు. 42 ఏళ్ల ఫ్రెడ్రిక్ ఎరిక్ ఫెడర్లీ స్వీడన్ రాజకీయవాది. ఐరోపా ఉదారవాద ప్రజాస్వామ్యవాదుల కూటమిలో భాగస్వామి అయిన సెంటర్ పార్టీ సభ్యుడు. సెంటర్ పార్టీ ప్రస్తుత స్వీడన్ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామి. ఫెడర్లీ ఒరెబ్రో యూనివర్శిటీలో రాజకీయ, న్యాయ శాస్త్రాలు చదివారు. నార్టెల్జ్ టిడ్నింగ్ వార్తా పత్రికలో రాజకీయ సంపాదకునిగా పని చేశారు. 1997, '98లలో స్వీడన్ సైన్యంలో బాధ్యతలు నిర్వహించారు. 1998లో సోడర్మన్లాండ్ రాష్ట్రం, వాస్ట్మన్లాండ్ జిల్లా కుంగ్సోర్ మునిసిపాలిటి కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయారు. సెంటర్ పార్టీలో అనేక పదవులు నిర్వహించారు. 2002 నుండి 2007 వరకు యూత్ లీగ్ అధ్యక్షులు. 2006 నుండి 2014 వరకు స్వీడన్ పార్లమెంటు సభ్యుడు. స్వీడన్ నుండి ఐరోపా పార్లమెంటు సభ్యునిగా 01.07.2014న తొలిసారి, 2019లో రెండోసారి ఎన్నికై కొనసాగుతున్నారు. 2019 జులై నుండి ఐరోపా పార్లమెంటులో రెన్యు యూరోప్ గ్రూప్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. స్వీడన్‌లో పర్యావరణం, ప్రజారోగ్యం, ఆహార భద్రతల కమిటీ, మత్స్య కమిటి, రవాణాలో పశు సంరక్షణ కమిటీ, స్విట్జర్లండ్-నార్వేల సత్సంబంధాల సహకార ప్రతినిధివర్గం, యూరోపియన్- యూనియన్ ఐస్లాండ్‌ల సంయుక్త పార్లమెంటరీ కమిటీ, ఐరోపా ఆర్థిక అంశాల సంయుక్త పార్లమెంటరీ కమిటీల సభ్యుడు. పరిశ్రమలు, పరిశోధనలు, ఇంధనాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కమిటీలలో, చైనా సంబంధాల ప్రతినిధి వర్గంలో ప్రత్యామ్నాయ సభ్యుడు. ఇటీవల హంగరీలో మధ్యలింగ వ్యక్తుల హక్కుల ఉల్లంఘనపై చట్టాన్ని ప్రతిపాదించారు. చిన్న, మధ్య తరహా వాణిజ్యాలకు మద్దతుగా తాత్కాలిక సహాయ పథకం, వాతావరణ మార్పుకు అనుకూలంగా పథకాలను రూపొందించడంలో యూరోపియన్ -యూనియన్ వ్యూహాలను తయారు చేశారు. స్వీడన్ వ్యభిచార చట్టాల ప్రకారం లైంగిక సుఖాలు అందించడానికి శరీర వినియోగాన్ని అమ్మడం నేరం కాదు. ఆ సుఖాలను కొనడం నేరం. ఈ నేరానికి 6 నెలల శిక్ష పడుతుంది. 01.07.2011 నుండి ఈ శిక్షను ఏడాదికి పెంచాలని స్వీడన్ ప్రభుత్వం ప్రతిపాదించింది. చర్చలో ఈ నిర్ణయానికి అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా ఓటు వేసిన ఏకైక సభ్యుడు ఫెడర్లీ. తన పార్టీ ఒత్తిడికి వ్యతిరేకంగా ఓటు వేశానని చెప్పారు. డబ్బు చెల్లించి లైంగిక సుఖాలను కొన్న మహిళను ఆమె ఆమోదం లేకుండా తాకడం, ఆమెతో శృంగారంలో పాల్గొనడం స్వీడన్ చట్టాల ప్రకారం నేరం. అమెరికా రహస్య సైనిక కుట్రలను బయటపెట్టిన వికిలీక్స్ వీరుడు జూలియన్ అసాంజే (యూలియన్ అసానే) మీద మోపిన నేరం ఇదే. ఈ అసంబద్ధ నేరాలలో శిక్షను పెంచడం అసమంజసమని ఫెడర్లీ అభిప్రాయం. 2007లో మిత్రుడు పెసిన్కితో కలిసి స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో ఒక సలాడ్ బార్ ప్రారంభించారు ఫెడర్లీ. అయితే త్వరలోనే దివాలా తీశారు. బార్ భవన యజమాని అంగీకరించిన సౌకర్యాలను ఏర్పాటు లేదని అద్దె చెల్లించడం మానేశారు. కాని ఫెడర్లీ అధికార దర్పం చూపలేదు. తర్వాత భాగస్వాములు ఇద్దరూ ఆ యజమానికి 3 లక్షల క్రోనార్లు (స్వీడన్ కరెన్సీ క్రోనార్ ? దాదాపు రూ. 24 లక్షలు) చెల్లిస్తామని స్టాక్ హోమ్ జిల్లా కోర్టులో ఒప్పందం చేసుకున్నారు. నష్టపోయినా న్యాయానికి కట్టుబడ్డారు. 2014లో ఫెడర్లీ దూరపు బంధువుకు బాలికల అత్యాచారం కేసులో సుదీర్ఘ జైలు శిక్ష విధించారు. ఈ విషయం కొన్ని రోజుల క్రితమే ఒక ఆకాశరామన్న ఉత్తరం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఫెడర్లీకి 2020 జూన్‌లో ఈ విషయం తెలిసిందని ఆ ఉత్తరం తెలిపింది. స్వీడిష్ టెలివిజన్, రేడియోలు స్వయంప్రతిపత్తి సంస్థలు. ఈ సంస్థల నిర్వహణకు ప్రతి పౌరుని ఆదాయం నుండి నెలకు 100 క్రోనార్లు (దాదాపు రూ. 800లు) తప్పనిసరి పన్నుగా వసూలు చేస్తారు. ఆ డబ్బును ఈ సంస్థలకు నేరుగా చెల్లిస్తారు. ఇవి, ప్రభుత్వంతో సంబంధం, వాణిజ్య ప్రకటనలు లేకుండా, ప్రజలకు బాధ్యత వహించి పని చేస్తాయి. ఫెడర్లీ వివరాలను సేకరించి బహిర్గతం చేయడంలో టెలివిజన్, రేడియోలు క్రియాశీలకంగా పని చేశాయి. ఫెడర్లీ బయట తిరగలేనని, పత్రికలను ఎదుర్కొనలేనని ప్రకటించి అజ్ఞాతంలోకి వెళ్లారు. అనారోగ్య సెలవుపై ఉన్నానని పార్టీకి తెలిపారు. బంధువు శిక్ష విషయాన్ని ఫెడర్లీ దాచాడని, తమ ప్రతినిధిగా, తమ పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించాడని, తన విశ్వాసాన్ని కోల్పోయాడని స్వీడన్ ప్రజలు గొడవ చేశారు. ఈ విషయం పార్టీకి తెలియదని పార్టీ నాయకురాలు అన్నీ లోఫ్ తెలిపారు. ఫెడర్లీపై తగు చర్య తీసుకోడానికి పార్టీ సమాయత్తమవుతోంది. చర్య ప్రకటిస్తామని చెప్పింది. ఫెడర్లీ కోసం వెదుకుతోంది. స్వీడిష్ మితవాద ప్రతిపక్షానికి అనవసర గోలకు అవకాశమే లేదు. ఫెడర్లీ బంధువు అత్యాచారం- శిక్ష విషయాన్ని మీడియా నిష్పక్షపాతంగా ప్రచారం చేసింది. ప్రజలు క్రియాశీలకంగా వ్యవహరించారు. రాజకీయ పార్టీలు సకారాత్మకంగా స్పందించాయి. బంధువు శిక్ష విషయం ముందు తెలిసి ఉంటే ఫెడర్లీని పార్టీ తరఫున అధికారాలకు, పదవులకు పార్టీ ప్రతిపాదించేది కాదు. అభాండ అభియోగి వెంటనే సిగ్గుపడ్డారు. నిరూపణల మాటెత్తకుండా, దోషిలా, పదవుల నుండి తప్పుకోడానికి సిద్ధపడ్డారు. ఎవరి బాధ్యతలు వారు స్వతహాగా, చక్కగా, నిర్వర్తించారు. ఇదీ స్వీడన్ రాజకీయ పార్టీల, నాయకుల నైతికత. మీడియా, ప్రజల అవగాహన, చైతన్యం. ప్రజాస్వామ్య విలువలను పాటించే తీరు. బాధ్యతాయుత స్వీడిష్ ప్రజాస్వామ్యం.

## వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ టోల్ రుసుము కట్టకుండా వాహనాలను పంపి నిరసన తెలిపిన రైతు, ప్రజా సంఘాలు



ఓర్వకల్లు (ప్రజాపాలన) : ఈరోజు ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా వద్ద ఏ ఐ కె ఎస్ సి సి పిలుపుమేరకు టోల్ రుసుము కట్టకుండా వాహనాలను పంపి నిరసన తెలిపిన రైతు , ప్రజా సంఘాలు. ఈ సమావేశానికి ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జగన్నాథం అధ్యక్షత వహించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రభాకర్ రెడ్డి, రామాంజనేయులు చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు, రైతు సంఘం సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు, రైతు సురాజ్య నాయకులు శేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె వి నారాయణ, శ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, సిఐటియు నాయకులు రాముడు , కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ రైతు సంఘాలు గత 16 రోజుల నుండి ఢిల్లీలో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయడం తప్ప వారి సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను రైతులతో లేదా పార్లమెంటులో చర్చించకుండా కేవలం ఆ దాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలతో చర్చించి వారు తయారుచేసిన చట్టాలనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని విమర్శించారు. 2014 ఎన్నికలలో ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని తెలియజేసి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ కంపెనీలు తయారు చేసిన చట్టాలను అమలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే మూడు వ్యవసాయ చట్టాలను మరియు ఎద్దు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు, రైతు సంఘం నాయకులు నాగన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రకాష్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ జె ఎన్ శేషయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజ్, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, రాముడు, సిఐటియు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి నగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా దండోరా మోగిస్తాం

### యం డి ఆనంద్ బాబు ఎపిడికెయస్ రాష్ట్ర అధ్యక్షులు



ఓర్వకల్లు (ప్రజాపాలన) : సరైన కూటికి గుడ్డకు నోచుకోక పోయినా, నిరంతర కులవివక్షకు బలవుతున్నా ఆత్మగౌరవం కొరకు అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న దళితులుగా రైతుల పోరాటానికి అండగా నిలుద్దామని ఎపిడికెయస్ రాష్ట్ర అధ్యక్షులు యం డి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఓర్వకల్ మండల కమిటి సమావేశం శనివారం స్థానిక నన్నూరు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షులు స్వాములు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం డి ఆనంద్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సత్యం, మండల కార్యదర్శి జెరుదొడ్డి మద్దిలేటి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా సామాజిక అసమానతలతో దళితులు, దళిత వృత్తులు చేసేవారు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని, ఆర్థిక సామాజిక అసమానతలు రూపుమాపేందుకు ఉధృతమైన ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలన్నారు. నేడు దేశానికి అన్నం పెట్టే రైతు కంట నీరు పెడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ అసందర్భాలోచిత విధానాల కారణంగా గత 17 రోజులుగా రైతులు దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారని, పోరు చేసే రైతన్నలకు అండగా, దళితులంతా దండుగా కదిలి దళిత దండోరా మోగిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులు ఆంద్ర గురుస్వామి, మండల నాయకులు రామాంజనేయులు, లింగ స్వామి, లక్ష్మణ స్వామి, మద్దిలేటి, శ్రీనివాసులు, అన్నయలు, రామకృష్ణ, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, మద్దయ్య తో పాటు మరో పదిమంది పాల్గొన్నారు.

# "ఆంధ్రప్రదేశ్ మదర్ థెరీసా" ప్రొఫెసర్ షేక్ బషీర్

గన్నవరం (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణా తెలుగు రాష్ట్రంలో అమూల్యమైన సేవలను అందిస్తున్న ప్రొఫెసర్ షేక్ బషీర్ ఆంధ్రప్రదేశ్ మదర్ థెరీసా అని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. శనివారంనాడు గన్నవరం మండలం దావాజీగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కార్యాలయం లో వెంకట్ మాట్లాడుతూ గన్నవరం రాజీవ్ నగర్ కు చెందిన కర్నాటి మహాలక్ష్మి కుమారుడు రవితేజ కాళ్లు చేతులే కాకుండా ఒళ్లంతా గడ్డలు,పైగా కటిక పేదరికంతో పాటు తండ్రి కూడా లేరని ఆపరేషన్ ఖర్చులకు పైసా లేని పరిస్థితిలో విజయవాడ చెందిన లైఫ్ లాంగ్ పిట్



నెష్ అధినేత ఎన్.ఆర్ .ఐ కాలేజీ ప్రొఫెసర్ షేక్ బషీర్ దృష్టి కి తెలుసుకొని వెళ్ళడం జరిగిందని వెంటనే ప్రొఫెసర్ బషీర్ ముందుకు వచ్చి మానవత్వంతో స్పందించి రవితేజ ఆపరేషన్ చేయించడం దాతృత్వాన్ని చాటుకున్నారని వెంకట్ అన్నారు. మానవత్వం ఉన్నది అనడానికి ఈ సంఘటనే నిదర్శనమని అయన అన్నారు రవితేజ ఆపరేషన్ అరవింద్ ఆర్థోకేర్ అధినేత సూరెడ్డి అరవింద్ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగిందని వెంకట్ తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ షేక్ బషీర్ మాట్లాడుతూ రవితేజకు సామాజిక బాధ్యతగా మానత్వంతో ఆపరేషన్ చేయించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. రవితేజకు ఆపరేషన్ చేయించి దాతృత్వాన్ని చాటుకున్న ప్రొఫెసర్ బషీర్‌కు డాక్టర్ సూరెడ్డి అరవింద్‌కు గన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మరియు రవితేజ తల్లి మహాలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ నిషేధం అమలులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### నగర కమిషనర్ పి.విశ్వనాథ్

చిత్తూరు (ప్రజాపాలన) : పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించిన ప్లాస్టిక్ ని నిషేధించడం లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని నగర కమిషనర్ పి విశ్వనాథ్ చెప్పారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2021 లో భాగంగా ఈనెల 10న నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర కమిషనర్ పి.విశ్వనాథ్ షీల్డు, ప్రశంసాపత్రాలను అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అమలు మొదటగా ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు.ప్లాస్టిక్ కవర్ల కు బదులుగా గుడ్డ,నారతో చేసిన బ్యాగుల వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ, తడి,పొడి వ్యర్థాల నిర్వహణ అంశాలపై భావి పౌరులుగా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. గృహాల్లో తడి, పొడి వ్యర్థాలను వేరుచేసి ఇవ్వడంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో చిత్తూరు ఉత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రతి వారం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థుల చెతే మాట్లాడించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోఎంహెచ్వో శ్రీనివాసరావు,హెచ్ఎంలు, సానిటరీ ఇన్స్పెక్టర్, యూత్ ఫర్ బెటర్ చిత్తూర్ ప్రతినిధి విష్ణు, పాఠశాలల సమన్వయకర్త ఏకాంబరం రెడ్డి, బాబు రెడ్డి, పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా...కొత్తపేట బ్లూసోమ్స్ ఆస్పత్రిలో దారుణం

గుంటూరు (ప్రజాపాలన) : జిల్లాలోని కొత్తపేట బ్లూసోమ్స్ ఆస్పత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మూడు నెలల శిశువు మృతి చెందింది. ఆ శిశువుకు గత మూడు నెలలుగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న ఆ బాలిక మృతిచెందింది. ఆ శిశువు చికిత్స కోసం ఇప్పటివరకు ఆసల్పత్రి యాజమాన్యంకు శిశువు తల్లిదండ్రులు రూ.11 లక్షలు చెల్లించారు. మరో రూ.3 లక్షలు కడితేనే మృతదేహం ఇస్తామని ఆస్పత్రి యాజమాన్యం చెబుతున్నట్లు బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు. బ్లూసోమ్స్ ఆస్పత్రి ఎదుట రాత్రి నుంచి బంధువుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి కొడాలి నాని కృషితో రూ.22కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం

- పూర్తయిన ఆర్టీసీ ఉద్యోగుల క్వార్టర్స్ కూల్చివేత పనులు
- టెంపరరీ వెహికల్ మెయింటినెన్స్ పిట్ పనులకు శ్రీకారం
- జనవరిలో కొత్త గ్యారేజ్ నిర్మాణ పనులు ప్రారంభం
- ఆధునిక హంగులతో ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మిస్తా
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 12 (ప్రజాపాలన) : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కృషితో గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.22కోట్ల నిధులను మంజూరు చేసింది. దాదాపు 4ఎకరాల విస్తీర్ణంలో ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజ్, ఆర్టీసీ ఉద్యోగుల క్వార్టర్స్ ఉన్నాయి. గుడివాడ బస్ డిపో పరిధిలో 102 సర్వీస్‌లు నడుస్తుండగా కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా ప్రస్తుతం 60సర్వీస్‌లను మాత్రమే నడుపుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ గత 30ఏళ్ళలో ఎంతో అభివృద్ధి చెందుతూ వచ్చింది. బస్టాండ్ మాత్రం ఎటువంటి అభివృద్ధికీ నోచుకోలేదు. దీంతో బస్టాండ్ చుట్టుపక్కల ఎప్పటికపుడు రోడ్లు, డ్రైన్ల నిర్మాణం జరుగుతుండడంతో ఎత్తైన ప్రాంతంగా మారిపోయింది. బస్టాండ్ మాత్రం లోతట్టు ప్రాంతంలోనే ఉండిపోయింది. దీనివల్ల కొద్దిపాటి వర్షం కురిసినా నాలుగు వైపుల నుండి వర్షపునీటితో పాటు డ్రైన్లలోని మురుగునీరు కూడా బస్టాండ్‌ను ముంచెత్తడం జరుగుతోంది. గుడివాడ నియోజకవర్గానికి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం ఎన్నికల హామీగా నిలుస్తూ వస్తోంది. ఎన్నికల్లో ఎవరు గెల్చినా మళ్ళీ ఎన్నికల వరకు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం ఊసెత్తని పరిస్థితులే ఉన్నాయి. దశాబ్దాలుగా గుడివాడలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కొనసాగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో 2004లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన మంత్రి కొడాలి నాని గుడివాడ ఆర్టీసీ



బస్టాండ్ నిర్మాణంపై దృష్టి పెట్టారు. అయితే అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అంతగా స్పందించ లేదు. ఆ తర్వాత రెండుసార్లు ఎమ్మెల్యేగా గెల్చినప్పటికీ మంత్రి కొడాలి నాని ప్రతిపక్ష పాత్రకే పరిమితమయ్యారు. అయితే ఆర్టీసీ బస్టాండ్ సమస్యను మాత్రం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువస్తూనే ఉన్నారు. 2019 ఎన్నికల్లో నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలవడం, పార్టీ అధికారంలోకి రావడమేగాక మంత్రి పదవిని కూడా కొడాలి నాని చేపట్టారు. వెనువెంటనే ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి తొలి ప్రాధాన్యం ఇచ్చారు. సీఎం జగన్మోహనరెడ్డి కూడా సానుకూలంగా స్పందించారు. బస్టాండ్ నిర్మాణానికి రూ.22కోట్ల ప్రభుత్వ నిధులను మంజూరు చేశారు. అధికారంలో లేకపోవడం వల్లే ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించలేకపోతున్నానని చెబుతూ వచ్చిన మంత్రి కొడాలి నాని అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి దశాబ్దాలుగా నెరవేరని కలను సాకారం చేశారు. బస్టాండ్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ కూడా ముగిసింది. ఒకవైపు బస్టాండ్ నుండి ఆర్టీసీ సర్వీస్‌లను తిప్పుతూనే బస్టాండ్, గ్యారేజ్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళున్నారు. మొదటగా బస్టాండ్‌కు తూర్పువైపున ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల క్వార్టర్స్‌ను కూల్చివేశారు. బస్సులకు కింద నుండి మరమ్మతులు చేసేందుకు టెంపరరీ వెహికల్ మెయింటినెన్స్ పిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ సర్వీసింగ్ యూనిట్ పనులు కొనసాగుతున్నాయి. మరో నెల రోజుల్లో ఈ పనులను పూర్తిచేసి పాత గ్యారేజ్ ప్రాంతంలో కొత్తగా గ్యారేజ్‌ను నిర్మించే పనులను ప్రారంభిస్తారు. 9నెలల్లో గ్యారేజ్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టనున్నారు. ఆ తర్వాత బస్సుల పార్కింగ్‌ను సర్కస్ గ్రౌండ్ ప్రాంతానికి మార్చి ఆ తర్వాత బస్టాండ్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడలో దశాబ్దాలుగా కొనసాగుతూ, ఎన్నికల హామీగా కూడా నిలుస్తూ వస్తున్న ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాన్ని సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం నుండి రూ.22కోట్ల నిధులను మంజూరు చేయించానన్నారు. వచ్చే నెల్లో గ్యారేజ్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఆ తర్వాత ఆధునిక హంగులతో బస్టాండ్‌ను నిర్మిస్తామన్నారు. ప్రయాణీకులకు బస్టాండ్ ద్వారా మరిన్ని సౌకర్యాలను కల్పించడంతో పాటు మెరుగైన సేవలందించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు మంత్రి కొడాలి నాని చెప్పారు.

# అరకులోయ విశాఖ ఘాట్ రోడ్డులో మట్టిని తొలగించాలి

విశాఖపట్నం (ప్రజాపాలన) : మట్టిని తొలగించారు వహదన చోదకులకు ఇబ్బందులు పెట్టడం వదలరు అంటూ విశాఖ వైపు నుండి అరుకు అందాలను తిలకించడానికి వస్తున్నా, పర్యటకులు శనివారం నాడు ఆర్ అండ్ బి వారి మీద మండి పడ్డారువివరాలు ఇలా ఉన్నాయి శని,ఆదివారాల్లో అరుకు ప్రాంతాల అందాలను సందర్శన కొరకు అధిక సంఖ్యలో సందర్శకులు వస్తుపోతుంటారు.అయితే అరుకు విశాఖ ఘాట్ రోడ్డులో బురదమట్టిపూడ్చుకుపోయి ఆరుఏడు నెలల నుండి వహనచోదకులకు తీవ్ర




ఇబ్బందులు పెడుతుంది.కొన్ని సమయాల్లో వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి.అయిన ఆర్ అండ్ బి వారు చాల నిర్లక్ష్యంగా పాటిస్తున్నారని వహనచోదకులు మండి పడితున్నారు.

# అరకులోయ నాణ్యత లోపంతో గుమ్మకోట భీమవరం వంతెన నిర్మాణం



విశాఖపట్నం (ప్రజాపాలన) : అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ భీమవరంలో వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతుంది. వంతెన నిర్మాణ పనులు నూతనంగా దర్శన మిస్తున్న,ఒక పక్క క్రాక్ ఇచ్చి ఇరిగిపోయి గట్టిగా వాన కురిస్తే కొట్టుకు పోయేలా ప్రమాదముందని చుట్టుపక్కల గిరిజన అంటున్నారు దీంతో పాటు వంతెన నిర్మాణ పనులు నాణ్యత లోపం అని కూడ అంటున్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న గాజువాక ట్రాఫిక్: సీఐ శివ ప్రసాద్




గాజువాక (ప్రజాపాలన) : ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సిఐ శివప్రసాద్ నేతృత్వంలో వాహన తనిఖీ వాన సోదరులకు అవగాహన వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శివ ప్రసాద్ మాట్లాడుతూపోలీసులు, ప్రజలు మధ్య సఖ్యత ఉంటే నే ఏదైనా సాధ్యం అన్నారు ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఎవరైనా అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ట్రాఫిక్ సమస్య ను తమ దృష్టి తీసుకొచ్చిన వి.3 న్యూస్ ఈ సందర్భంగా అభినందించారు. ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పేద రోగికి దాతల ధాతృత్వము



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఎచ్చెర్లనియోజకవర్గం రణస్థలం మండలం జే.ఆర్.పురం పంచాయతీ వెంకటేశ్వర కాలనీ నివాసి తిప్పాన వెంకట సత్యం,వయస్సు 50 సంవత్సరాలు. చిరు వ్యాపారం చేసుకుంటూ భార్యా ముగ్గురు కుమార్తెలతో అద్దెఇంట్లోనే ఏదోలా జీవనం కొనసాగిస్తున్నాడు.ఆ కుటుంబం మీద కాలం పగబట్టిందో ఏమో వెంకట సత్యంకు గొంతు కేన్సర్ వచ్చింది. రెక్కడితేగాని డొక్కాడని ఆకుటుంభం ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకుంటున్నా రోజు గడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.ఆ పేద కుటుంబాన్ని శ్రీ ఇదదాసుల విద్యా ఆరోగ్య సేవ ఫౌండేషన్ తరుపున దాతల ద్వారా రూ.65,111 విరాళం సేకరించి ఎచ్చెర్లనియోజకవర్గ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్ గారు చేతుల మీదుగా బాధితుడుకు అందజేశారు. ఇందులో భాగంగా ఎచ్చెర్లనియోజకవర్గ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్10,000వేలురూపాయలు మిగతా ఫౌండేషన్ సభ్యులు 55,111రూపాయలు అందజేసి ధాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఇదదాసుల విద్యా ఆరోగ్య ఫౌండేషన్ అధ్యక్షులు ఇదదాసుల తిరుపతిరాజు,మేమున్నాం సేవా సంఘం అధ్యక్షులు పచ్చిగుళ్ల సాయిరాం,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దన్నాన సీతారాం, పిన్నింటి సత్యంనాయుడు,కంబపు రామిరెడ్డి,మహంతి సత్యనారాయణ,తిప్పాన సతీష్,కాంట్రాక్టు నాయుడు, చింతలపూడి సత్యం,అముజూరి శ్రీను,వడ్డాది శ్రీను,తదితరులు పాల్గొన్నారు

## అరకులోయ టూరిస్టులకు తీరనున్న కష్టాలు!




విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖపట్నం నుండి అరుకు వెళ్లే గుహాల నుంచి దూసుకుపోయే పాసింజర్ ట్రైన్లో వెళ్తే ఆ మాజాయే వేరుగా ఉంటుంది కదా...అధికంగా ప్రపంచ నలుమూలల నుంచి అరుకు అందాలను ఆస్వాదించడానికి పర్యటకులు అధిక సంఖ్యలో ఎగపడుతుంటారు.అయితే ప్రజల్ని పట్టిపీడిస్తున్న కరోనా.. మహమ్మారి ప్రభావం వలన దేశ విదేశాల పర్యటకులు అరుకు అందాలు ఆస్వాదించడానికి కొంతమంది మాత్రమె నిరాకరిస్తున్నారు.అయిన సరే పోయే ప్రాణమేగా అంటూ... అరుకు అందాలను తిలకించడానికి సై అంటున్నారు.లాక్ డౌన్ కారణంగా మార్చి నెల నుంచి అరుకు పాసింజర్ సర్వీసు నిలిచిపోయింది.కోవిడ్ నిబంధనలకు సడలింపుతో సందర్శకుల కోసం మళ్ళీ ఈ నెల 18వ,తేదీ నుంచి విశాఖ-కిరండోల్ పాసింజర్ నడపనున్నట్లు విశాఖ వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే.త్రిపాఠి ప్రకటన భాగంగా తెలిపారు.

## సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ అరెస్టు



విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో అనపర్తి హేమ సుందర్ ఛత్తీస్ ఘడ్ లో సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు గాజువాక చెందిన ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో ముగ్గులోకి దించి మధ్యమధ్యన లాడ్జిలో కి వెళ్లి సహజీవనం చేసి పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి సహజీవనం వలన ప్రెగ్నెన్సీ నీకు కూడా టాబ్లెట్లు వేసి ఇ ప్రెగ్నెన్సీని తీయించి మోసం చేసినందుకు గాను సదరు హేమ సుందర్ గాజువాక సి ఐ మల్లేశ్వరరావు శనివారం అరెస్టు చేసి ఇ కోర్ట్‌కి పంపించడం జరిగింది.

## తనూజను ఇబ్బందిపెట్టిన రాము అరెస్టు



విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక పోలీస్ స్టేషన్ చెందిన నర్సిపురం తనూజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన భర్త అయిన కళింగపట్నం రామ్ తనని వివాహం చేసుకున్న తర్వాత ఇబ్బందులు కలుగు చేస్తున్నాడని శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేయుగా సదరు రాముని గాజువాక పోలీసులు అరెస్టు చేసి కోర్టులో చేశారు సదరు రాముఎయిర్పోర్ట్ దగ్గర ఉన్న రజిత కాలనీకి చెందిన వ్యక్తి గాజువాక షీలా నగర్ చెందిన వ్యక్తి.


## ఎండోన్మెంట్ అధికారులకు 33 లక్షల 90 వేలరూపాయలు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ క్రింద డిపాజిట్ అందజేత






గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీనీలకంటేశ్వర దేవస్థానం పునఃప్రతిష్ఠలో భాగంగా భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు నిధులు మంజూరు చేయుటలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసులు, కందుకూరు శాసన సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులకు గుడ్లూరు మండల ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు, శివాలయ కమిటి సభ్యులు, వైఎస్సార్ పార్టీ మండల నాయకులు మేళతాళాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం మంత్రిగారు, ఎమ్మెల్యే గారు, శ్రీనీలకంటేశ్వర స్వామిని దర్శించి, అమ్మవారికి పట్టుబట్టలు,పసుపు కుంకుమలు సమర్పించారు. తీర్థ ప్రసాదాలు సేవించి, ఆలయ విశిష్టత ను గూర్చి పూజారి ద్వార తెలుసుకొని దేవస్థానం 13వ శతాబ్దంలో నిర్మించబడినట్లు, స్వయంభువుగా ఇక్కడ నీలకంటేశ్వరుడు వెలిసినట్లు శాసనాలు తెలుపుతున్నాయని పూజారి వివరించటం జరిగింది. ఈ గుడ్లూరు గ్రామంలో ఎర్రప్రగడ జన్మించిన పుణ్యగడ్డ అని,ఆయన ఈ ఆలయ ప్రాంగణంలో వుండే మహాభారతంలో నన్నయ్య గారు అసంపూర్తిగా వదిలిన అరణ్య పర్వాన్ని పూర్తి చేశారని చరిత్రను వివరించారు.అంతగొప్ప విశిష్టతను కలిగిన దేవాలయం నేడు శిథిలావస్థకు చేరటం గ్రామానికి ఏమాత్రం మంచిది కాదని అందుకే మంత్రిగారి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి ఇక్కడికి వచ్చినట్లు సమాచారం. గుడ్లూరు గ్రామస్తులు 2014-15సంవత్సరంలో ఆలయ పునరభివృద్ధికి తెలుగుదేశం పార్టీఅధికారంలో వుండగా 13లక్షల రూపాయలు ఏర్పాటు చేసినట్లు అంచన.ఇప్పుడు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో మరో 20లక్షల రూపాయలు సమీకరించి మొత్తం కలిపి 33లక్షల 90వేల రూపాయలు ఎండోన్మెంట్ అధికారులకు బ్యాంక్ అకౌంట్ రూపంలో మంత్రిగారి సమక్షంలో ఆలయ కమిటిసభ్యులు అందించుట జరిగింది. ఈ సందర్భంగా ఎండోన్మెంట్ అధికారులు స్పందించి ఆలయ అభివృద్ధికి కావలసిన నిధులను రాష్ట్ర ఎండోన్మెంట్ శాఖ నుంచి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాసన సభ్యులు మాట్లాడుతూ హిందూదేవాలయాలలో దీప ధూప నైవేద్యాలకు కరువొచ్చిందని ,ఇది ఎంత మాత్రం మానవ మనుగడకు మంచిది కాదని స్పష్టం చేశారు. ప్రజల దుర్గుణాలే దీనికి కారణం అని తెలిపారు. దేవాలయ భూముల వేలం పాట డబ్బులు సక్రమంగా చెల్లిస్తే ఇలాంటి హీన పరిస్థితుల్లో ఆలయాల మనుగడ ఉండబోదని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటప్రకారం చెప్పిన వాగ్దానాలు అన్ని నెరవేర్చుతున్నారని తెలిపారు. అలాగే ఆలయ అర్చకులకు గౌరవ వేతనం ఇచ్చేవిధముగా చర్యలు తీసుకుంటామని మంత్రి గారు తెలిపారు. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకోసం తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయ భూములు ఆ క్రమనకు గురై ఉన్నాయని, వాటిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎండోన్మెంట్ అధికారులను మంత్రిగారిని ఆలయకమిటి వారు, మండల అధికారులు పుష్ప గుచ్చాలతో, శాలువాలు కప్పి గౌరవించుకొన్నారు. అనంతరం గుడ్లూరు ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు మంత్రిగారు. వారు ఏర్పాటు చేసిన గౌరవ మర్యాద ఆతిద్యాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు నీలకంటేశ్వర స్వామి ఆలయకమిటి సభ్యులు వ్యాపార వేత్త శ్రీ బొమ్మిశెట్టి కాశి విశ్వనాధం 10లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు. చుండూరు కొండయ్య అనే రైతు ఆలయంలో నంది ప్రతిష్టకు 5లక్షల రూపాయల ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మంత్రిగారితో పాటు, ఆలయ ఈ. ఒ. క్రిష్ణ వేణి, కందుకూరు గ్రూప్ టెంపుల్ కమిషనర్ మాధవి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ లింగపనాయుడు,కందుకూరు సి. ఐ. విజయకుమార్, గుడ్లూరు మండల, రెవిన్యూ అధికారులు, గుడ్లూరు ఎస్. ఐ, కె.మల్లికార్జున, పోలీస్ సిబ్బంది, వైఎస్సార్ మండల కన్వీనర్ కాపులూరు క్రిష్ణ యాదవ్, గుడ్లూరు సచివాలయ సిబ్బంది, వైఎస్సార్అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గాంధీ కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి వర్ధంతి



విశాఖపట్నం (ప్రజాపాలన) : కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. ఆయన "విశాఖ గాంధీ"గా సుపరిచితులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురం లో నవంబరు 1922 న జన్మించారు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసారు. ఆయన తండ్రి బ్రహ్మాజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవారు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యారు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నారు. ఆయన పోరాటంలో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో కలసి పనిచేసారు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాటానికి గానూ ఆలీపూర్ క్యాంప్ వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించారు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో స్టేట్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించారు. దాని ఫలితంగా వారి గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించబడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా అందరి యువకుల వలెనే ఇష్టపడేవారు. కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యారు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మార్క్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు. సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్నేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్ఎమ్‌డిసి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం సుగర్ ఫ్యాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యారు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం సుగర్స్ చే నడుపబడుతూ ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టారు. ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మతసామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించేది. ఈ సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించింది. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉంది. వారితో కలిసి పనిచేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు. అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయానా బావమరిది. విశాఖనగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్లుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు. ఆయన డిసెంబరు 13 2016 న తన 95వ యేట మరణించారు.

## నవగ్రహా దేవాలయం నిర్మించి అన్నసమరదన కార్యక్రమం



విశాఖపట్నం (ప్రజాపాలన) : జీవీఎంసీ 6వ వార్డు పరిధి కొమ్మాది గ్రామ శివారు మా దేవిమెట్ట గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జీవీఎంసీ వార్డు తెలుగు యువత అధ్యక్షులు లొడగల జానకిరామ్ తన తండ్రి గారైన కీ"శే శ్రీ లొడగల సత్యం గారు,తాత గారు కీ" శే శ్రీ లొడగల అప్పారావు, నాన్నమ్మ కీ" శే పైడమ్మ గార్ల జ్ఞాపకార్థం నేను నా కుటుంబ సభ్యులు నవగ్రహా దేవాలయం నిర్మించి విగ్రహాలను యజ్ఞ హెూమాది పూజలతో ప్రతిష్టి చేసి అన్నసమరదన కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లొడగల కృష్ణ,గ్రామ ఆలయ కమిటీ సభ్యులు గొలగాని సన్యాసిరావు,లొడగల పైడిరాజు,మొల్లి లక్ష్మణరావు,నమ్మి శ్రీను,లొడగల రాంబాబు,బోయి శ్రీనురమాదేవి,ఆలయ అర్చకులు నేతేటి చక్రధర్ శర్మ గారు మారికవలస గ్రామ వైస్సార్సీపీ నాయకులు ముచ్చి రామారావు గారు,దేవర రమణ గారు, గ్రామ మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో అన్నసమరదన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లుక్కురు గ్రామ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : శాంతకుమారి



విశాఖపట్నం (ప్రజాపాలన) : కాంగ్రెస్ పార్టీ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇంచార్జి పాచిపెంట శాంతకుమారి అరుకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయతీ లుక్కురు గ్రామం సందర్శన భాగంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానికుల నుంచి అడిగితెలుసుకున్నారు. ఇందులో ముఖ్యంగా వేసవి కాలం రాకముందే తమ గ్రామంలో తీవ్ర నీటి సమస్య ఉందని, విద్యుత్, పాఠశాల, కమ్యూనిటీ హాల్, తదితర సమస్యలున్నాయని, అలాగే నీటితొట్టె నిర్మించి ఉన్నప్పటికీ విద్యుత్ సదుపాయం లేక నీటి సమస్య పూర్తిగా ఉందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో ఈ సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా పలువురు కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా నియంత్రణకు మరింత అప్రమత్తత అవసరం

### ధర్మాన కృష్ణదాసు!




విశాఖపట్నం (ప్రజాపాలన) : మీడియాలో సమావేశంలో ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్,రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా కలెక్టర్ జె.నివాస్ కరోనా నియంత్రణకు మరింత అప్రమత్తత అవసరమని ఉపముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంపు సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కరోనా ప్రపంచాన్ని గడ గడ లాడించిన తరుణంలో మన రాష్ట్రంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. అత్యధికంగా కరోనా పరీక్షల నిర్వహించిన రాష్ట్రం మనదేనన్నారు. మన జిల్లాలో ముఖ్యమంత్రి ఆదేశాలతో పాటు మన జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆధ్వర్యంలో యంత్రాంగం మంచి సేవలను అందించిందని తెలిపారు. ఆ చర్యల ఫలితంగా కరోనా తగ్గుదలలో సఫలీకృతులం అయ్యామని తెలిపారు. మన జిల్లాలో ఎక్కువ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రజలను నిరంతరం అప్రమత్తత చేయడం జరిగిందని తెలిపారు. వలస కార్మికుల రాక వలన కరోనా వ్యాధి ప్రబలినా, వైద్య ఆరోగ్య శాఖ, రెవిన్యూ శాఖ, పోలీసు శాఖ, తదితర ప్రభుత్వ యంత్రాంగం అందించిన నిరంతర సేవల ఫలితంగా డిశంబరు నాటికి తగ్గుదల వచ్చిందన్నారు. అనేక దేశాలలో సెకెండ్ వేవ్ ప్రారంభమైనందున మనం ఇప్పటి వరకు తీసుకున్న జాగ్రత్తలను కొనసాగించవలసిన అవసరం వుందన్నారు. ఇందు నిమిత్తం ప్రభుత్వం, డిశంబరు ఒకటవ తేదీ నుండి జనవరి 19వ తేదీ వరకు 50 రోజులు కేంపెయిన్ నిర్వహిస్తున్నదని తెలిపారు. కరోనా ప్రబలకుండా మనమంతా కలసికట్టుగా పని చేయాలని కోరారు. ముఖ్యంగా మనది వ్యవసాయాధారిత జిల్లా కావున సంక్రాంతి పండుగను ఘనంగా జరిపించుకోవడం జరుగుతుందని, బంధు మిత్రులతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. గ్రామాల నుండి పట్టణాలకు షాపింగుల కోసం రావడం జరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కరోనా సెకెండ్ వేవ్ ప్రబలకుండా మరింత అప్రమత్తత అవసరమన్నారు. వాక్సిన్ వచ్చే వరకు జాగ్రత్తగా వుండాలని కరోనా జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, కరోనాను పూర్తిగా నిర్మూలన చేయడానికి ప్రభుత్వం 50 రోజులు పోజిటివ్ వార్ ప్రకటించిందన్నారు. కోవిడ్ నుండి పూర్తి రక్షణ కోసం ప్రభుత్వం 50 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. రైతుల పండుగ సంక్రాంతి, కుటుంబ సమేతంగా చేసుకునే ఆంధ్రుల పండుగ అని, మనందరం జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మార్చి నుండి నేటి వరకు జిల్లా యంత్రాంగం ముఖ్యంగా మన జిల్లా కలెక్టర్ కరోనా కట్టడికి శక్తి వంచన లేకుండా అవిశ్రాంతంగా పని చేసారని తెలిపారు. ప్రపంచం మొత్తంలో కరోనా తీవ్ర ప్రభావాన్ని చూపించిన సమయంలో మనం కూడా కొంత కరోనాకు గురి కావడం జరిగిందన్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే మన జిల్లాలో కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇందుకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్, వైద్య సిబ్బంది, వాలంటీర్లతో సహా అందరూ మంచి సేవలను అందించారని తెలిపారు. ప్రభుత్వం కరోనా సెకెండ్ వేవ్ ప్రబలకుండా అడ్డుకోవడానికి 50 రోజుల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో ప్రభుత్వ శాఖలన్నీ పాల్గొంటాయని తెలిపారు. ప్రింట్ ఎండ్ ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఈ కరోనాతో యుద్ధం అనే ఉద్యమంలో పాల్గొని తమ వంతు సహకారం అందించాలసి కోరారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కరోనాపై పోరాటానికి 50 రోజులు ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. వాలంటీర్లు ఈ 50 రోజుల పాటు ఇంటింటికీ వెళ్ళి మాస్కు వుపయోగించటం, సానిటైజరు వుపయోగించుకునే విధానం, సామాజిక దూరం పాటించడం, పరిశుభ్రత తదితర విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించడం జరుగుతున్నదన్నారు. ఈ నెల 1వ తేదీన కార్యక్రమం ప్రారంభమైనదని, 2020 జనవరి 19 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ, ఇండస్ట్రీస్, సివిల్ సప్లైస్, ఎగ్రికల్చర్, లేబల్ డిపార్టు మెంటు, ఎండోమెంట్స్, సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్, స్వయంశక్తి సంఘాలు, ఆటో వారు, ఉపాధిహామీ పని వారు, స్వచ్ఛంద సంస్థలతో విస్తృతంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెకెండ్ వేవ్ ప్రబల కుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ కరోనా పూర్తి నివారణకు సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కె.చంద్రనాయక్ కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## గ్రూప్-1 పరీక్షలను పక్కాగా నిర్వహించాలి!

### జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి



శ్రీకాకుళం (ప్రజాపాలన) : శ్రీకాకుళం, జిల్లాలో ఈ నెల 14 నుండి 20 వరకు జరగనున్న ఏ.పి.పి.యస్.సి గ్రూప్ - 1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఛాంబరులో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎచ్చెర్లలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కళాశాలతో పాటు వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో డిసెంబర్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు గ్రూప్ - 1 పరీక్షలు జరగనున్నాయని అన్నారు. శ్రీ వెంకటేశ్వర కళాశాలకు 117 మంది, శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాలకు 195 మంది వెరశి 312 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతీ రోజూ ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 01.00గం. వరకు సాగే ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని అన్నారు. కోవిడ్ దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు కోవిడ్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసారు. తప్పనిసరిగా శానిటైజర్, మాస్కు , సామాజిక దూరం పాటించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎటువంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని, అభ్యర్థులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఏదైనా సమస్యలు తలెత్తితే ఏ.పి.పి.యస్.సి సెక్షన్ ఆఫీసర్ ఢిల్లీశ్వరరావు, సెల్ నెం. 90145 50915 నెంబరును సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, పరీక్షలను సజావుగా, పక్కగా నిర్వహించేందుకు అధికారులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్ పర్యవేక్షక ఇంజినీర్ యన్.రమేష్, ఎచ్చెర్ల తహశీల్దారు యస్.సుధాసాగర్, ఉప తహశీల్దారు బి.ప్రసాదరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి, పోలీస్ శాఖ, ఇతర శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నటనతో ఆకట్టుకున్న 70 సంవత్సరాల వృద్ధుడు




తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట (ప్రజాపాలన) : టిక్ టాక్ రోపిసో వంటి సోషల్ మీడియాలో తన నటనతో అందరిని ఆకటుకుంటున్నారు 70 సంవత్సరాల వృద్ధుడు కొత్తపేటకు చెందిన పొదిలి సత్యనారాయణ మూర్తి తన మనువరాలు శ్రీవల్లి తో కలిసి తీసిన డాన్సులు కామెడీ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి సత్యనారాయణ మూర్తికి కళ్లు కనిపించవు ఆయనకు కళ్లు లేకపోయినా 70 సంవత్సరాల వయసులో ఇంత యాక్టివ్ గా ఉంటూ డాన్సులు కామెడీ ఇరగదీస్తున్నారు అని పలువురు సత్యనారాయణ మూర్తి ని అభినందిస్తున్నారు..

## జీవో నెం.3 రద్దుపై ముంచంగిపుట్టులో చర్చ



విశాఖపట్నం (ప్రజాపాలన) : డివిజన్ స్థాయి సెమినార్ అరుకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా జీవో నెంబర్ 3 సాధన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట.అప్పలనర్సా మాట్లాడుతూ, జీవో నెంబర్ 3 చట్ట బద్ధతకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, గిరిజన సలహా మండలి టీఎసి తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నారాయణ, రాష్ట్ర నాయకులు పీ.ప్రసాద్, పి.నీలకంఠం, బి.త్రినాధ్, ఎం. ధర్మ, ఎస్.గోపి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్ రహదారిలో రోడ్డు ప్రమాదం! ప్రమాదాలు నివారించాలి

### ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న లారీ



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఘటన స్థలిలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలుఎయిర్పోర్ట్ నుంచి కాన్వెంట్ వైపు వెళ్లే మార్గంలో ఈప్రమాదం చోటుచేసుకుంది సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ కి తరలించారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా పోలీసులు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు! విశాఖ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ నాయుడు



విశాఖ పరవాడ (ప్రజాపాలన) : కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆర్ ఆర్ నాయుడు ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరడం జరిగింది త్వరలో అనేక కార్యక్రమాలు చేపడతాం అని ప్రజల సమస్యలు ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్తానని అలాగే ప్రతి మండలాల్లో కాంగ్రెసు సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా జరుగుతుంది ఈ కార్యక్రమంలో కోన రామానాయుడు (ధర్మ రాయుడు పేట) విశాఖ జిల్లా జనరల్ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ కార్య కర్తలు పాల్గొన్నారు.

## ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో వెంకన్న పాలెం లో కొత్త ఓటు నమోదు


విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక జీవీఎంసీ 64వ వార్డు వెంకన్న పాలెం 190,191,192 పోలింగ్ పరిధిలో 64 వార్డు వైఎస్ఆర్సీపీ అభ్యర్థి ధర్మాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆదేశాలతో 190,191,192. పోలింగ్ బూత్ పరిధిలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమం ధర్మాల శ్రీను మాట్లాడతూ వెంకన్న పాలెం పరిధిలో 18 సంవత్సరాల నిండిన యువతి , యువకులు కొత్త ఓటరు నమోదు చేసుకోవాలని కోరడమైనది. ప్రజాస్వామ్యంలో ఎంతో శక్తి ఉన్న ఓటు హక్కును యువత అందిపుచ్చుకోవాలి. ఓటు హక్కు లేని వారి కోసం ఓటునమోదుకార్యక్రమాన్ని చేపడుతున్నారు. డిసెంబరు 15 వరకు జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా 2021 జనవరి 1 నాటికి 18 ఎల్లు నిండే వారందరూ ఓటరుగా నమోదు చేసుకోండి .ఈ సదవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని మనవి.ఈ కార్యక్రమంలో గొందేశి జగదీశ్ రెడ్డి ధర్మాల, రోహిత్ రెడ్డి ,ధర్మాల రేవంత్ రెడ్డి,ధర్మాల వెంకటేష్ రెడ్డి, ధర్మాల దినేష్ రెడ్డి, సచివాయం సిబ్బంది మధుసూధన్ రావు వెంకన్న పాలెం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పడుతున్న వింత వ్యాధి కేసులు



పశ్చిమగోదావరి (ప్రజాపాలన) : ఏలూరులో అంతుచిక్కని వ్యాధి తీవ్రత నెమ్మదిస్తోంది. గత 24 గంటల్లో ఐదు కేసులు నమోదు కాగా ఇప్పటి వరకు మొత్తం 612 నమోదయ్యాయి. ఇక ఈ రోజు ఉదయం నుంచి కొత్త కేసులు ఒక్కటి కూడా నమోదు కాలేదు. ఇక ఇప్పటి వరకు 612 మంది అనారోగ్యం పాలవ్వగా 569 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం ఏలూరు ఆస్పత్రిలో ఏడుగురు బాధితులు.. విజయవాడ, గుంటూరు ఆస్పత్రుల్లో 35 మందికి చికిత్స అందిస్తున్నారు. ఇక ప్రత్యేక వార్డుల్లోని బాధితులను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.

# రాకెట్ రెడీ: పీఎస్ఎల్వీ సీ50



నూళ్లూరుపేట (ప్రజాపాలన) : షార్‌లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఈనెల 17న సాయంత్రం 3.41 గంటలకు పీఎస్ఎల్వీ సీ50 ఉపగ్రహ వాహకనౌకను ప్రయోగించేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తోంది. 1,410 కేజీల బరువు కలిగిన సీఎంఎస్-01 (జీశాట్-12ఆర్) అనే సరికొత్త కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపనున్నారు. వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్‌లో (వ్యాబ్)లో రాకెట్ అనుసంధానం చేసిన దృశ్యాలను ఇస్రో శుక్రవారం విడుదల చేసింది.

# శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త

### కోవిడ్ నిబంధనలు పాటిస్తూ వృద్ధులు, చిన్నపిల్లలకు దర్శనం



తిరుమల (ప్రజాపాలన) : శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త అందించింది. వృద్ధులు, చిన్న పిల్లలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకోవచ్చని తెలిపింది. కోవిడ్ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు 65 ఏళ్ల పైబడిన వారు, 10 ఏళ్లలోపు పిల్లలను స్వామి వారి దర్శనానికి అనుమతించడం లేదు. దీనిపై టీటీడీకి నిత్యం వేల సంఖ్యలో అభ్యర్థనలు వస్తున్నాయి. చిన్న పిల్లల కేశ ఖండన, చెవిపోగులు కుట్టడం, అన్నప్రాసన, షష్టి పూర్తి చేసుకునేవారు, 70%--%80 ఏళ్ల శాంతి చేసుకొనే వారు ఉంటున్నారు. భక్తుల ఆచారాలు, సంప్రదాయాలు, మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలు కావడంతో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. 65 ఏళ్ళు పైబడిన వారు, పదేళ్ల లోపు పిల్లలు కోవిడ్ సూచనలు దృష్టిలో ఉంచుకుని, వారి ఆరోగ్య పరిస్థితులను గమనించుకొని జాగ్రత్తలతో స్వామి దర్శనానికి రావచ్చని తెలిపింది. ముందస్తుగా దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని, వీరికి ఎలాంటి ప్రత్యేక క్యూలైన్లు ఉండవని టీటీడీ తెలిపింది.

### ఏకాదశి ఆన్‌లైన్ కోటా విడుదల

భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 25 నుంచి జనవరి 3వ తేదీ వరకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను (రోజుకు దాదాపు 20 వేల టికెట్లు) శుక్రవారం ఉదయం 6.30 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. www.tirupatibalaji.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా భక్తులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

### నేడు డయల్ యువర్ ఈవో

డయల్ యువర్ ఈవో కార్యక్రమం శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరగనుంది. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ కార్యనిర్వహణాధికారి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డికి ఫోన్ చేసి నేరుగా తెలపవచ్చు. భక్తులు సంప్రదించవలసిన నంబర్ 0877--2263261.

# పెళ్ళిళ్ళు, శుభకార్యాలపై ఏలూరు వింత వ్యాధి ప్రభావం




ఏలూరు (ప్రజాపాలన) : పశ్చిమగోదావరి జిల్లా ఏలూరును గత కొద్ది రోజులుగా వింత వ్యాధి ప్రజలను బాధిస్తోంది. వ్యాధికి కారణాలేంటో ఇంకా వైద్య సంస్థలు తేల్చలేకపోయాయి. దీంతో ఏం చేయాలో తెలియక ఏలూరు వాసులు బంధువుల ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ ప్రభావం పెళ్ళిళ్ళు, శుభకార్యాలపై కూడా ప్రభావం చూపిస్తోంది. శుభకార్యాలకు ఇతర ప్రాంతాల నుంచి రావాలంటే బంధువులు ముఖం చాటేస్తున్నారు. వింత వ్యాధి భయంతో రావడం లేదని బంధువులు సమాచారం ఇస్తున్నారు. బంధువుల పెద్దగా రాకపోవడంతో శుభకార్యాల నిర్వాహకులు నిరాశలోకి వెళ్లిపోతున్నారు. గతంలో కరోనా వల్ల వివాహాలు వాయిదా పడితే.. తాజాగా వింత వ్యాధి ఏలూరు వాసులను మరింత బాధిస్తోంది. భారీగా ఏర్పాట్లు చేసుకున్నవారంతా ఇదేం దుస్థితి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 'ఆంధ్రాలో నాలుగు సింహాల టోపీకి విలువ తగ్గించారా?'



అమరావతి (ప్రజాపాలన) : పోలీసులు తమ టోపీలను పక్కన పెట్టి శాంటాక్లాజ్ టోపీలను ధరించడంపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఇదెక్కడి విధానమని ఆయన ప్రశ్నించారు. ఓ పోలీస్ స్టేషన్‌లో క్రిస్మస్ సంబరాలు జరుపుకుంటున్న వీడియోను తన ట్వీట్‌కు జత చేసిన ఆయన.. వైసీపీ పాలనలో పోలీస్ స్టేషన్‌లో ఈ సంబరాలు ఏంటని ప్రశ్నించారు.

హోంమంత్రి సుచరితను ఉద్దేశించి '12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కోవిడ్ నిబంధనలు అమలు చేస్తారు. ప్రతి సంవత్సరం జరుపుకోనే వినాయక చవితి పండుగకు విగ్రహాలు పెట్టకూడదంటారు. మరి వీరికి మాత్రం ఏ నిబందనలూ వర్తించవా' అనిఘాటుగా వ్యాఖ్యానించారు. '41 రోజులు అయప్ప మాల ధరించిన పోలీసులు.. నాలుగు సింహాలున్న పోలీసు టోపీని గౌరవిస్తారు. పవిత్ర రంజాన్ మాసంలో 41 రోజులు ఉపవాస దీక్ష చేసే ముస్లింలు.. నాలుగు సింహాలున్న టోపీని అంతే గౌరవంతో చూస్తారు. మరి క్రిస్మస్ సమయంలో అవసరంలేదా? లేదంటే ఆంధ్రాలో నాలుగు సింహాల టోపీకి విలువ తగ్గించారా?' అని ట్వీట్ చేశారు.

# ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా ఖాళీగా ఉన్న దివ్యాంగుల ఉద్యోగాల భర్తీ

### విభిన్న ప్రతిభావంతులు, లింగ మార్పిడి, వయోవృద్దుల శాఖ సంచాలకులు డాక్టర్ కృతికా శుక్లా



అమరావతి (ప్రజాపాలన): విభిన్న ప్రతిభావంతుల కోసం రిజర్వ్ చేయబడి, ప్రస్తుతం ఖాళిగా ఉన్న అన్ని ఉద్యోగాలను ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, లింగ మార్పడి, వయోవృద్దుల శాఖ సంచాలకులు డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఇందుకోసం నిర్ణీత కాలవ్యవధితో కూడిన షేడ్యూలును సిద్ధం చేసామని వివరించారు. ఈ నెల 25వ తేదీ లోపు వివిధ విభాగాలలో ఉన్న ఖాళీ పోస్టులను గుర్తించి, జనవరి 7వ తేదీ నాటికి నియామక ప్రకటన విడుదల చేయాలని ఆదేశించామని కృతికా శుక్లా తెలిపారు. జనవరి 31 నాటికి అన్ని దశలను దాటి నియామకాలను పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగుల సమస్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నారని, సిఎం ఆదేశాలమేరకే ఈ ప్రత్యేక నియామక ప్రక్రియను చేపట్టామని స్పష్టం చేసారు. ఆయా విభాగాలకు సంబంధించిన ఉపసంచాలకులు అందరికీ నియామక విషయంలో చేపట్టవలసిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామని, ప్రకటించిన షేడ్యూలు మేరకు ప్రక్రియ పూర్తి కాకుండా బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని డాక్టర్ కృతికా శుక్లా ప్రకటించారు.

### విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల కార్పోరేషన్ పరిధిలో ఉపకరణాల పంపిణీ

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల కార్పోరేషన్ పరిధిలో అందుబాటులో ఉన్న విభిన్న ఉపకరణాలను సైతం జనవరి 31వ తేదీలోపు పంపిణీ చేస్తామని సంస్థ నిర్వహణా సంచాలకురాలు డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అయా జిల్లాల పరిధిలోని సహాయ సంచాలకులు, మేనేజర్ల వద్ద దివ్యాంగులకు ఉపకరించే 2667 ఉపకరణాలు సిద్దంగా ఉన్నాయన్నారు. వీటిలో 231 మూడు చక్రాల సైకిళ్లు, 174 చక్రాల కుర్చీలు, 419 ఊతకర్రలు, 156 టచ్ ఫోన్లు, 1527 వినికిడి సాధనాలు, మరో 160 ఇతర ఉపకరణాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ నేపధ్యంలో ఇప్పటికే కార్పోరేషన్ చేరిన దరఖాస్తులను పరిశీలించి, అర్హుల జాబితా తయారు చేస్తారని కృతికా శుక్లా తెలిపారు. అయా జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నిర్ధేశించామన్నారు.

# పాన్‌కార్డు ఆధార్‌తో అనుసంధానానికి మార్చి 31 వరకు గడువు




న్యూఢిల్లీ (ప్రజాపాలన) : పాన్ కార్డును ఆధార్‌తో అనుసంధానించడానికి చివరి తేదీ 31 మార్చి 2021 గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 18 కోట్ల పాన్ కార్డ్ హోల్డర్లు ఆధార్‌తో లింక్ చేసుకోలేదని డేటాను ప్రభుత్వం పంచుకుంది. మీరు కూడా లింక్ కోసం చివరి తేదీ కోసం ఎదురు చూస్తున్నారా? కానీ, చివరి తేదీ కోసం వేచి ఉండటం సరైందేనా? పాన్-ఆధార్ లింక్‌ను లింక్ చేయడం తప్పనిసరి. ఇది చేయకపోతే, పాన్ కార్డ్ చెల్లదు. నిర్ణీత తేదీలోగా మీరు రెండింటినీ లింక్ చేయకపోతే, మీ పాన్ కార్డు నిష్క్రియాత్మకంగా మారుతాయని ఆదాయ పన్ను శాఖ ఇప్పటికే ప్రకటించింది. కానీ, ఇప్పుడు మీ కష్టాన్ని రెట్టింపు చేయవచ్చు. డిపార్ట్మెంట్ నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా, 2021 మార్చి 31 లోగా లింకింగ్ పనులు పూర్తి కాకపోతే, మీరు కూడా ఆదాయపు పన్ను చట్టం ప్రకారం రూ .10,000 జరిమానా విధించవచ్చు. పన్ను శాఖ ప్రకారం, 2021 మార్చి 31 తర్వాత ఎవరైనా నిష్క్రియాత్మక లేదా రద్దు చేసిన పాన్ ఉపయోగిస్తున్నట్లు తేలితే, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 272 బి కింద అతనికి రూ .10,000 జరిమానా విధించవచ్చు. మార్చి 31 లోగా పన్ను చెల్లింపుదారులు పాన్, ఆధార్ కార్డులను లింక్ చేయకపోతే, పాన్ కార్డు పనిచేయదని నోటిఫికేషన్‌లో పేర్కొంది. పాన్ కార్డ్ రద్దు అయినప్పుడు అనేక రకాల సమస్యలు ఉండవచ్చు. ఉదాహరణకు, మీరు బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించలేరు, ఆస్తిని కొనలేరు లేదా అమ్మలేరు, షేర్లు మరియు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టలేరు. అర్థం, పాన్ ఉన్నప్పటికీ, పాన్ అవసరమైన చోట మీరు పని చేయలేరు. పాన్ మరియు ఆధార్‌లను లింక్ చేయడానికి చివరి తేదీ చాలాసార్లు పొడిగించబడింది. ప్రస్తుతం, ఈ గడువును 31 మార్చి 2021 వరకు పొడిగించారు. దీని తరువాత, దానిని విస్తరించే పరిధి చాలా తక్కువ. మై గోవ్ ఇండియా ట్విట్టర్ పేజీ ప్రకారం, ఇప్పటివరకు 32.71 కోట్లకు పైగా పాన్ కార్డ్ హోల్డర్లు తమ పాన్ కార్డును ఆధార్‌తో అనుసంధానించారు. ట్వీట్ ప్రకారం జూన్ 29 వరకు 50.95 కోట్ల పాన్ కార్డులు పంపిణీ చేయబడ్డాయి. అయితే, 18 అంకెల పాన్‌లను 12 అంకెల ఆధార్‌తో అనుసంధానించలేదు. పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం, పన్ను శాఖ పాన్కు బదులుగా 12-అంకెల ఆధార్ నంబర్‌ను ఉపయోగించడానికి అనుమతించింది, అయితే అలా చేసేటప్పుడు మీరు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి, ఎందుకంటే మీరు తప్పు ఆధార్ నంబర్ ఇచ్చినా, మీకు రూ .10,000 లభిస్తుంది. భారీ జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కారణాల వల్ల, జరిమానా కూడా విధించవచ్చు.

# 'రాష్ట్రంలో మాఫియా శక్తులు స్వైర విహారం'...

### డీజీపీకి చంద్రబాబు లేఖ



అమరావతి (ప్రజాపాలన) : చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపా నేతలపై జరిగిన దాడి ఘటనపై డీజీపీకి తెదేపా అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి, మాఫియా శక్తులు స్వైర విహారం చేస్తున్నాయని పేర్కొన్నారు. దాడిని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన చేసిన తమ పార్టీ నేతలను అరెస్టు చేయటం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు విమర్శించారు. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లు వద్ద తెదేపా నేతలపై జరిగిన దాడి ఘటనపై డీజీపీ గౌతమ్ సవాంగ్‌కు ఆయన శనివారం లేఖ రాశారు. చిత్తూరు జిల్లాలో వరుస దాడులు, దౌర్జన్యాలతో వైకాపా నేతలు ప్రజాస్వామ్యానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అవినీతి, మాఫియా శక్తులు స్వైరవిహారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. చట్టబద్ధమైన పాలన స్థానంలో అరాచక పాలన రాజ్యమేలుతోందని విమర్శించారు. పోలీసుల్లో ఒక వర్గం అధికార వైకాపా నాయకులతో కుమ్మక్కై వారి చెప్పుచేతల్లో పని చేయడం దురదృష్టకరమని చంద్రబాబు దుయ్యబట్టారు. 'తంబళ్లపల్లెలో వైకాపా మాఫియా ఈసారి పడగ విప్పింది. కురబలకోట మండలం అంగళ్లు వద్ద అధికార పార్టీకి చెందిన తెదేపా నాయకుల వాహనాలపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడమే కాకుండా వారి వాహనాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ విధ్వంసకర దాడి అంతటితో ఆగకుండా ఒక విలేఖరిపై కూడా దాడి చేసి అతని కెమెరాను లాక్కున్నారు. వైకాపా దౌర్జన్యానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న తెదేపా నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని అంగళ్లుకు 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాయల్పాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు' అని చంద్రబాబు లేఖలో వివరించారు.

### పోలీసులు ప్రజలకు భద్రతగా నిలవాలి..

చిత్తూరు జిల్లా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారని.. ఈ ప్రాంతంలో ప్రజలపై వేధింపులు, చిత్రహింసలు, హత్యల కేసులు అత్యధికం కావడం ఏ మాత్రం యాదృచ్ఛికమైనవి కావని చంద్రబాబు విమర్శించారు. ఎస్సీలపై అక్కడ జరిగిన వరుస దాడులను గమనిస్తే ఎవరికైనా తెలిసిపోతుందన్నారు. ప్రతి సంఘటనలో నిందితులు అధికార వైకాపాకు చెందినవారైతే, బాధితులంతా సామాజికంగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాలవారేనన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే అసాంఘిక శక్తుల అడ్డా(డెన్)గా అధికారపార్టీ వైకాపా మారిందని ఆక్షేపించారు. ఇలాంటి వరుస ఘటనలు చోటు చేసుకుంటున్నా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం ఈ అరాచకశక్తులను ఇంకా ప్రోత్సాహిస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు, దౌర్జన్యాలు ఇలాగే కొనసాగితే ప్రజలకు పోలీసు వ్యవస్థపై గల నమ్మకం పూర్తిగా నశిస్తుందన్నారు. బాధితులను పోలీసులు వేధించడం కాకుండా భద్రతగా నిలబడాలని లేఖలో చంద్రబాబు కోరారు.

# వాడరేవు మత్స్యకారులపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

ప్రకాశం (ప్రజాపాలన) : చీరాలలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. రహదారులను దిగ్బంధించి వాడరేవు మత్స్యకారులు నిరసన చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వాడరేవు మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఉదయం నుంచి చీరాలలో మత్స్యకారుల ఆందోళన కొనసాగుతోంది. ఈపురుపాలెం ఎస్సై, చీరాల రూరల్ సీఐని సస్పెండ్ చేయాలని ఆందోళన చేపట్టారు. మత్స్యకారులతో ఎమ్మెల్యే కరణం బలరాం మాట్లాడుతున్నారు. అయితే నిన్న వాడరేవు మత్స్యకారులపై కఠారివారిపాలెం మత్స్యకారులు దాడి చేశారు. ఈ దాడిలో మాజీ సర్పంచ్ రమణ సహా 20 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు. స్పెషల్ పార్టీ పోలీసులతో వాడరేవు, కటారివారిపాలెంలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సముద్రంలో చేపల వేటకి బల్లవల వినియోగంపై ఇరు గ్రామాల మత్స్యకారుల మధ్య వివాదం చెలరేగిన విషయం తెలిసిందే.

# అనంతపురం జిల్లాలో విషాదం.. హెచ్ఎం ఆత్మహత్య



అనంతపురం (ప్రజాపాలన) : పెనుగొండ నియోజకవర్గంలో విషాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం ఆత్మహత్య చేసుకున్నారు. ఒంటిపై కిరోసిన్ పోసుకుని ప్రాణాలు తీసుకున్నారు. సుబ్రహ్మణ్యం.. పరిగి మండలం విట్టాపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# నెల్లూరు జిల్లాలో వైసీపీ చోటా నేత హల్ చల్

నెల్లూరు (ప్రజాపాలన) : ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీ చోటా నేత హల్ చల్ చేస్తున్నాడు. ఆయన ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగిపోతోంది. అడ్డగోలు అవినీతి, పెద్ద ఎత్తున ప్రభుత్వ భూముల దురాక్రమణ, పార్టీ పదవులు, ఉద్యోగుల బేరాల పరంపర నిరాటంకంగా సాగిపోతోంది. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే సొంత పార్టీ వారిపైనా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. విలేజ్ సెక్రటరీ నుంచి ఏపీ చీఫ్ సెక్రటరీ వరకు ఆయనపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి వ్యతిరేకంగా పని చేసిన చేజర్ల చలమారెడ్డికి పెత్తనం ఇచ్చారు. ఇంకేముంది పేనుకు పెత్తనం ఇస్తే సామెతను తలపించేలా ఈయన సొంతపార్టీ నేతలు, కార్యకర్తలకే ఎసరు పెడుతున్నారట. బద్వేలు రంగారెడ్డి , చేజర్ల సుబ్బారెడ్డిలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి ఎప్పటి నుంచో సన్నిహితులు. ఆయన పలుమార్లు ఎమ్మెల్యేగా గెలవడంలో కీలక భూమిక పోషించారు. గత ఎన్నికల అనంతరం చలమారెడ్డిని దగ్గరకు తీయాలని చంద్రశేఖర్ రెడ్డికి వారే సూచించారు. అంతేకాదు కమ్మవారిపాలెం సొసైటీ ఛైర్మన్ పగ్గాలు ఇప్పించారు. అంతే ఆ తర్వాత ఎమ్మెల్యేకు అత్యంత ముఖ్యులైన రంగారెడ్డి, సుబ్బారెడ్డి కూడా సైడ్ అయిపోయారట.

# ఏపీలో బీజేపీ పాలన ఖాయం: రమన్ సింగ్



తిరుపతి (ప్రజాపాలన) : జగన్ ప్రభుత్వం నవరత్నాలను కేంద్ర పథకాలను పేరు మార్చి అందిస్తోందని ఆ పార్టీ నేత రమన్ సింగ్ విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గాన్ని ఉద్దేశించి ఆన్‌లైన్‌లో రమన్ సింగ్ ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు జగన్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పాలన ఖాయమని స్పష్టం చేశారు. పోలవరం, స్పెషల్ స్టేటస్, విశాఖ జోన్‌ల విషయంలో బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని రమన్ సింగ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'అంబాని, అదానీల కోసమే వ్యవసాయ చట్టాలు'



గుంటూరు (ప్రజాపాలన) : అంబాని, అదానీల కోసమే వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చారని సీపీఐ నేత నారాయణ, సీపీఎం నేత మధు విమర్శలు గుప్పించారు. వారిద్దరి ఆదాయం పెరుగుతుంటే రైతుల ఆదాయాలు తగ్గిపోతున్నాయన్నారు. వ్యవసాయ చట్టాలతో పాటు విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ల మేలు కోరే చట్టాలివి అని వ్యాఖ్యానించారు. గతంలో వ్యవసాయ చట్టాలకు మద్దతుగా ఓటు వేసిన పార్టీలు నేడు రైతులకు మద్దతు తెలుపుతున్నాయని మండిపడ్డారు. చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని నారాయణ, మధు డిమాండ్ చేశారు.

# టోల్ ప్లాజా వద్ద రైతు సంఘాల ధర్నా

కృష్ణా (ప్రజాపాలన) : జిల్లాలోని పొట్టిపాడు టోల్ ప్లాజా దగ్గర రైతు సంఘాలు ధర్నా నిర్వహించారు. వ్యవసాయ చట్టాలను కేంద్రం రద్దు చేయాలని డిమాండ్‌తో ధర్నాకు దిగారు. అలాగే టోల్‌పాజా వద్ద రైతు ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో టీడీపీ, వామపక్షాలు, రైతు సంఘాలు పాల్గొన్నాయి.



# నిహారిక పెళ్లి.. స్టార్ వైఫ్స్ డిజైనర్ లుక్ కాస్ట్ లీ గురూ






నిహారిక కొణిదెల– చైతన్య జొన్నలగడ్డ 5డే వెడ్డింగ్ సెలబ్రేషన్‌లో భాగంగా రాజస్థాన్ లో రెండు రోజుల డెస్టినేషన్ వివాహం హాట్ టాపిక్‌గా మారింది. పెళ్లి వేడుకలు ముగిసినా అభిమానుల్లో ఈ వేడుక గురించి ఇంకా హాట్ హాట్ గా చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఈ పెళ్లిలో స్టార్ కపుల్ డిజైనర్ లుక్ గురించి మగువలు స్టార్ వైఫ్స్ ధరించిన ఖరీదైన చీరల గురించి ఆరాలు ఓ రేంజులోనే ఉన్నాయి. నిహారిక ధరించిన పెళ్లి చీర ఖరీదు ఏకంగా 20లక్షలు వెచ్చించారని గుసగుసలు వినిపించగా.. ఈ పెళ్లి ఆద్యంతం ఎంతో డిజైనర్ లుక్ తో కాస్ట్ లీగా కనిపించిన బన్ని వైఫ్ స్నేహారెడ్డి .. చెర్రీ వైఫ్ ఉపాసన లుక్ గురించి చాలా ఆసక్తికర చర్చ సాగుతోంది. ఖరీదైన చీరలు.. డిజైనర్ డ్రెస్ లు.. వాటికి కాంబినేషన్ గా కాస్ట్ లీ డైమండ్ నెక్లెస్ లతో వీరంతా పెళ్లి వేదికకు ప్రత్యేక ఆకర్షణను తెచ్చారు. పెళ్లి వెన్యూకి ప్రత్యేక విమానంలో వెళ్లేప్పుడు స్నేహ ధరించిన ఫ్రాక్ అనితా డోంగ్రే రూపొందించినది. దీని ఖరీదు రూ .12900 కాగా ఆమె జీన్ బ్యాగ్ డియోర్ బ్రాండ్ కి సుమారు రూ. 2. 5లక్షలు ఉంటుందని అంచనా. సంగీత్ లో స్నేహ దుస్తులను అమిత్ అగర్వాల్ రూపొందించారు. వీటి ఖరీదు 4.4 లక్షలు. ఉపాసన రామ్ చరణ్ ప్రయాణంలో ధరించిన డ్రెస్ ఖరీదైనదే. ఆ రోజు ఉపాసన హీర్మేస్ హ్యాండ్ బ్యాగ్ ధరించగా.. దాని ధర రూ 11. 8లక్షలు అని తెలిసి కళ్లు తేలేస్తున్నారు నెటిజనం. పెళ్లికి ఉపాసన దుస్తులను తరుణ్ తహిలియా – మనీష్ మల్హోత్రా రూపొందించారు. ఈ డిజైన్ల కోసమే లక్షల్లో చెల్లించారని అంచనా. అందాల కథానాయిక లావణ్య త్రిపాఠి కూడా ఖరీదైన లుక్‌తో కనిపించారు. మనీష్ మల్హోత్రా రూపొందించిన బ్లూ చీరతో ఆమె అతిథుల దృష్టిని ఆకర్షించింది. ఈ చీర ఖరీదు సుమారు రూ. 1.4లక్షలు అని తెలిసింది. చిరు పెద్ద కుమార్తె సుష్మిత పోస్ట్ వెడ్డింగ్ పార్టీలో సభ్యసాచి పొందించిన చీరలో కనిపించారు. సుమారు దీని వెల.85 వేలు అని తెలిసింది. ఇక పెళ్లి ఆద్యంతం మెగాస్టార్ చిరంజీవి స్పెషల్ డిజైనర్ లుక్ లో కనిపించగా ఆయన లుక్ ని కుమార్తెలే డిజైన్ చేశారట. చిరు చరణ్ ఎంతో డీసెంట్‌గా కనిపించినా ఖరీదైన డ్రెస్సులను ప్రత్యేకించి డిజైన్ చేయించుకున్నారని తెలుస్తోంది. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ తన డిజైనర్ లుక్ కోసం లక్షల్లో వెచ్చించారట.

# ఈ ఏడాది హిట్టు కొట్టిన హీరోలు వీరే!





నలుగురు కలిస్తే చాలు .. పదిమంది పోగైతే చాలు వాళ్ల మధ్య సినిమాను గురించిన చర్చ తప్పకుండా నడుస్తుంది. ఒక సినిమా సెట్స్ పైకి వెళ్లిన దగ్గర నుంచి థియేటర్ నుంచి వెళ్లెవరకూ అందరి నాలుకలపై నానుతూనే ఉంటుంది. ఎక్కువమంది ఎక్కువ సేపు మాట్లాడుకునే అంశం సినిమానే అంటే అతిశయోక్తి కాదేమో. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ .. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఏడాది పాటు వచ్చిన సినిమాలను గురించి మాట్లాడుకోవడం కూడా సహజంగా జరుగుతుంటుంది. అయితే అలా ఈ సారి పూర్తిస్థాయిలో చర్చించుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే కరోనా కారణంగా ఈ ఏడాది మూడో నెల నుంచే థియేటర్లు మూతబడ్డాయి. అప్పటి నుంచి నిన్నమొన్నటి వరకూ అదే పరిస్థితి కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడిప్పుడే మల్టీ ఫ్లెక్స్ లు కొద్దికొద్దిగా తెరుచుకుంటున్నాయి. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో విడుదలైన సినిమాలను ఒకసారి వెనక్కి వెళ్లి పరిశీలిస్తే వాటిలో ఒక మూడు సినిమాలు మాత్రమే థియేటర్ల దగ్గర సందడి చేశాయి. వినోదమే ప్రధానంగా సాగిన ఆ సినిమాలు అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీసుల దగ్గర కాసుల వర్షాన్ని కురిపించాయి. థియేటర్లు మూతబడటానికి ముందు సందడి చేసిన ఆ సినిమాల సంగతులేమిటో ఇప్పుడు చూద్దాం. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది 'సంక్రాంతి'కి కొన్ని సినిమాలు బరిలోకి దిగాయి. ఆ సినిమాల్లో ప్రధానమైనవిగా 'సరిలేరు నీకెవ్వరు' .. 'అల వైకుంఠపురంలో' నిలిచాయి. 'సరిలేరు నీకెవ్వరు' విషయానికొస్తే అనిల్ రావిపూడి దర్శకుడిగా ఈ సినిమా తెరకెక్కింది. మేజర్ అజయ్ కృష్ణగా మహేశ్ బాబు నటించిన ఈ సినిమాలో ఆయన జోడీగా రష్మిక మందన అలరించింది. చాలా గ్యాప్ తరువాత విజయశాంతి రీ ఎంట్రీ ఇవ్వడం ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాక్షన్ .. ఎమోషన్ .. కామెడీ పాళ్లను సమానంగా కలుపుకుని ఆవిష్కరించబడిన ఈ సినిమా మహేశ్ బాబు కెరియర్లోనే అత్యధిక వసూళ్లను రాబట్టింది. విడుదలైన అన్ని కేంద్రాల్లోను సక్సెస్ ఫుల్ గా రన్ అవుతూ సంక్రాంతి విజేతగా నిలిచింది. మహేశ్ బాబుకి హ్యాట్రిక్ హిట్ ను అందించి మరో ప్రత్యేకతను సంతరించుకుంది. 'సరిలేరు నీకెవ్వరు' విడుదలైన మరుసటి రోజునే 'అల వైకుంఠపురంలో' థియేటర్లకు వచ్చింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఓ తండ్రి తన కొడుకును శ్రీమంతుడిగా చూసుకోవాలనే స్వార్థంతో చేసిన ఒక పని ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందనే కథాకథనాలతో ఈ సినిమా తెరకెక్కింది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అల్లు అర్జున్ జోడీగా పూజా హెగ్డే నటించింది. త్రివిక్రమ్ తరహా ట్రీట్మెంట్ .. అల్లు అర్జున్ నటన .. పూజాహెగ్డే గ్లామర్ .. ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలిచాయి. తమన్ ఈ సినిమాను మ్యూజికల్ హిట్ గా నిలబెట్టాడు. ఫ్యామిలీ ఎమోషన్స్ నేపథ్యంలో సాగే కథ కావడంతో సంక్రాంతి బరిలో ఈ సినిమా ఒక రేంజ్ లో దూసుకుపోయింది. బన్నీ కెరియర్లో ప్రత్యేకమైన స్థానంలో నిలిచింది. ఇదే నెలలో 'ఎంతమంచివాడవురా'తో కల్యాణ్ రామ్.. 'డిస్కోరాజా'గా రవితేజ.. 'అశ్వద్ధామ'గా నాగశౌర్య రంగంలోకి దిగినప్పటికీ ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. ఫిబ్రవరి మాసంలో 'జాను' .. 'వరల్డ్ ఫేమస్ లవర్' .. 'భీష్మ' సినిమాలు భారీ అంచనాల మధ్య థియేటర్స్ కి వచ్చాయి. తమిళంలో వైవిధ్యభరితమైన చిత్రంగా ప్రశంసలను అందుకున్న '96' మూవీని 'జాను' పేరుతో తెలుగులోకి రీమేక్ చేసి వదిలారు. శర్వానంద్ – సమంత కలిసి నటించిన ఈ కథకి ఇక్కడ కూడా బ్రహ్మరథం పట్టడం ఖాయమని అనుకున్నారు. '96' దర్శకుడికే తెలుగు రీమేక్ బాధ్యతను అప్పగించారు. కానీ స్లో నేరేషన్ కారణంగా ఇక్కడి ప్రేక్షకులకు ఈ కథ అంతగా ఎక్కలేదు. ఇక విజయ్ దేవరకొండ 'వరల్డ్ ఫేమస్ లవర్' కూడా భారీ అంచనాల మధ్య ఎంట్రీ ఇచ్చి బొక్క బోర్లా పడింది. క్రాంతిమాధవ్ ఈ సినిమాలో మూడు కథలను చెప్పడానికి ప్రయత్నించాడు. కాకపోతే ఒక కథను చెప్పడంలోనే సక్సెస్ అయ్యాడు. ఫలితంగా అభిమానులను నిరాశ పరచడమే కాదు విజయ్ దేవరకొండ జోరుకు కూడా కళ్లెం వేసేసింది. ఈ నెల చివర్లో వచ్చిన 'భీష్మ' మాత్రం థియేటర్లను మళ్లీ కళకళలాడించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నితిన్ జోడీగా రష్మిక ఆకట్టుకుంది. ఈ ప్రేమకథా చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుని తనది గోల్డెన్ లెగ్ అనే విషయాన్ని మరోసారి నిరూపించింది. చాలాకాలం తరువాత నితిన్ కి ఊరటను ఇచ్చిన సినిమా ఇది. కామెడీ పాళ్లు తగ్గని కథాకథనాలు .. ఫైట్లు .. పాటలు ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచాయి. అంతకుముందు కన్నా నాయకా నాయికలను అందంగా చూపించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. యూత్ మెచ్చిన సినిమాగా 'భీష్మను నిలిపాడు. ఆ తరువాత వచ్చిన 'హిట్'.. 'రాహు' సినిమాలు ఆ స్థాయికి తగినట్టుగానే ఆడాయి. మార్చి నెలలో 'పలాస 1978'.. 'ఓ పిట్టకథ'.. 'ప్రేమ పిపాసి'.. 'శివన్' సినిమాలు రాగా ఒక్క 'పలాస' మాత్రమే ఫరవాలేదనిపించుకుంది. 1978లో 'పలాస'లో జరిగిన ఒక యధార్థ సంఘటన ఆధారంగా దర్శకుడు కరుణకుమార్ ఈ సినిమాను తెరకెక్కించాడు. పాత్రలను మలిచే విధానంలోను .. సన్నివేశాలకు సహజత్వాన్ని ఆపాదించే విషయంలోను దర్శకుడు సక్సెస్ అయ్యాడు. అయితే ఆయన ఎంచుకున్న కథాకథనాల కారణంగా ఒక వర్గం ప్రేక్షకులను మాత్రమే మెప్పించగలిగాడు. ఇలా ఈ ఏడాదిలో మూడు నెలల్లో మూడు సినిమాలు మాత్రమే ప్రేక్షకులను పూర్తిస్థాయిలో ఆకట్టుకోగలిగాయి. బాక్సాఫీసు దగ్గర నుంచి భారీ లాభాలను తెచ్చిపెట్టగలిగాయి. కొత్త ఏడాది ఎవరెవరికి కలిసొస్తుందో.. ఎవరెవరికి సక్సెస్‌ను కలిపిస్తుందో చూడాలి.

# కరోనా నుండి కోలుకున్న నటికి పక్షవాతం

సినీ ప్రముఖుల్లో కరోనా ప్రభావం తీవ్రంగానే కనిపిస్తుంది. ఇప్పటికే దాదాపు అన్ని భాషలకు చెందిన ప్రముఖులు కరోనా బారిన పడ్డారు. కొందరు కరోనాను జయించి మళ్లీ షూటింగ్ లతో బిజీ అవుతున్నారు. ఈ సమయంలోనే కొందరు ఇంకా అనారోగ్య సమస్యలతోనే ఉన్నారు. ఇటీవల బాలీవుడ్ నటి శిఖా మల్హోత్రా కరోనా బారిన పడ్డారు. ఇటీవలే ఆమె కరోనాను జయించారు. ఈసమయంలోనే మళ్లీ ఆమె అనారోగ్యం బారిన పడింది. మూడు వారాల పాటు కరోనాతో పోరాడిన ఆమె ఇప్పుడు పక్షవాతం కు గురైనట్లుగా తెలుస్తోంది. శిఖ మల్హోత్ర కు శరీరంలో కుడి భాగం పూర్తిగా పక్షవాతం కారణంగా లేవకుండా అయ్యింది. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రిలో జాయిన్ చేసి చికిత్స అందిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. కరోనా లాక్ డౌన్ సమయంలో నర్స్ గా మారి రోగులకు సేవ చేసి దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న నటి శిఖ ఇప్పుడు ఇలా ఆసుపత్రిలో జాయిన్ అవ్వడంతో బాలీవుడ్ వర్గాల వారు మరియు అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో నటించిన ఈమె ప్రస్తుతం సినిమాలేమి చేయడం లేదు. కరోనా నుండి కోలుకున్న కొన్ని రోజుల్లోనే మళ్లీ ఇలా అవ్వడం బాధకరం.





# నా రొమాన్స్ ఓల్డ్ స్టైల్‌లో ఉంటుంది : కియారా



బాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ కియారా అద్వానీ. అర్జున్ రెడ్డి హిందీ రీమేక్ కబీర్ సింగ్ తర్వాత కియారా అద్వానీ కెరీర్ పూర్తిగా టర్న్ అయ్యింది. బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తోంది. ఇటీవల ఈమె 'ఇందూకి జవానీ' సినిమా చేసింది. ఆ సినిమాలో మరీ బోల్డ్ అమ్మాయిగా నటించింది. డేటింగ్ యాప్స్ ను నమ్మి మోసపోయే అమ్మాయి పాత్రలో కియారా కనిపించింది. ఈతరం అమ్మాయిలు మరీ ఇలా తయారు అయ్యారా అనిపించేలా ఆ పాత్ర ఉంటుంది. మరి కియారా ఎలాంటి అమ్మాయి అంటూ ఈ సమయంలో చాలా మంది నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కియారా క్లారిటీ ఇచ్చింది. ఇందూకి జవానీ సినిమాలో నటించినా కూడా నేను ఇందు టైప్ అస్సలు కాదు. ఇందూ ఈతరం రొమాంటిక్ లైఫ్ స్టైల్ కలిగి ఉన్న అమ్మాయి. కాని నా రొమాంటిక్ లైఫ్ స్టైల్ మాత్రం చాలా ఓల్డ్. నా రొమాంటిక్ థాట్స్ అన్ని కూడా ఓల్డ్ గా ఉంటాయి. డేటింగ్ యాప్స్ వరకు నేను వెళ్లాలనుకోవడం లేదు అంటూ తన మనసులోని విషయాలను చెప్పింది. ఓల్డ్ రొమాన్స్ స్టైల్ ను ఇష్టపడుతాను అని.. కాలంతో అన్ని విషయాల్లో మారాలని ఏమీ లేదు అంటూ చెప్పుకొచ్చింది. సినిమాలో వరకే ఆ రొమాంటిక్ డేటింగ్ యాప్ లైఫ్ స్టైల్. కాని నిజ జీవితంలో మాత్రం అలా కాదని క్లియర్‌గా బల్ల గుద్ది మరీ చెప్పింది.

## 'క్రాక్' కోసం అనిరుధ్ ఆలపించిన 'భలేగా తగిలావే బంగారం' సాంగ్..!




మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ "క్రాక్". గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రవితేజకు జోడీగా శ్రుతి హాసన్ నటిస్తోంది. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రవితేజ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన 'క్రాక్' ఫస్ట్ లుక్ మరియు టీజర్ విశేష స్పందన తెచ్చుకున్నాయి. అలానే దీపావళి నాడు రిలీజ్ చేయబడిన 'భూమ్ బద్దల్' లిరికల్ వీడియో కూడా భూమ్ బద్దలు చేసింది. ఈ క్రమంలో 'క్రాక్' నుంచి మరో సాంగ్ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేశారు. 'భలేగా తగిలావే బంగారం..' అనే సాంగ్ ని డిసెంబర్ 13న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్ తమన్ స్వరపరిచిన ఈ పాటను యంగ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుథ్ పాడటం విశేషం. ఇద్దరు టాప్ మ్యూజిక్ డైరెక్టర్స్ కలిపి ఓ పాట చేయడంతో 'భలేగా తగిలావే బంగారం' సాంగ్ పై అంచనాలు పెరిగాయి. ఈ సాంగ్ ఎలా ఉంటుందో తెలియాలంటే రేపటి వరకు ఆగాల్సిందే. కాగా సరస్వతి ఫిలిమ్స్ డివిజన్ బ్యానర్ పై ఠాగూర్ మధు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో వరలక్ష్మి శరత్ కుమార్ – సముద్రఖని కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతికి థియేటర్లలో విడుదల చేయనున్నారు.

# 'డర్టీ పిక్చర్' నటి అనుమానాస్పద మృతి

విద్యాబాలన్ నటించిన 'డర్టీ పిక్చర్' సినిమాలో కీలక పాత్రలో నటించిన బాలీవుడ్ నటి మోడల్ ఆర్య బెనర్జీ మృతి చెందారు. కోల్కతాలోని తన ఇంట్లో ఆమె మృతి చెందింది. నిన్న ఉదయం పని మనిషి వచ్చి తలుపులు ఎంతగా కొట్టినా ఓపెన్ చేయక పోవడంతో అనుమానం వచ్చింది. దాంతో వెంటనే ఆమె పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తలుపులు పగులకొట్టి చూడగా ఆర్య బెనర్జీ మృతి చెంది ఉంది. ఆర్య బెనర్జీ ముక్కు నుండి రక్తం రావడంతో పాటు బెడ్ మీద పడి ఉండటంతో ఆత్మహత్య కాదేమో అనే అనుమానంను పోలీసులు మరియు ప్రత్యక్ష సాక్ష్యులు వ్యక్తం చేస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె కాల్ డేటాను పరిశీలించడంతో పాటు ఆమె సన్నిహితులను మరియు పని మనిషిని విచారిస్తున్నారు. నటిగా పలు సినిమాల్లో నటించి మెప్పించిన ఆర్య బెనర్జీ మృతి పట్ల బాలీవుడ్ సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 33 ఏళ్ల ఆర్య బెనర్జీ వ్యక్తిగత మేనేజర్ ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమెది హత్యనా ఆత్మహత్యనా అనే విషయాన్ని పోలీసులు నిర్ధారించేందుకు శవ పంచనామా నిర్వహిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com